teenmaardesk@gmail.com

RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు...

తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 244 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | ఆదివారం | 5 జనవరి 2025 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.


## పోలవరం ప్రాజెక్ట్ ప్రభావంపై నివేదికకు సీఎం ఆదేశాలు



హైదరాబాద్, జనవరి 04 (తీన్మార్ న్యూస్): పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణంతో తెలంగాణపై పడే ప్రభావంపై ఐఐటీ హైదరాబాద్ టీంతో నివేదిక తయారు చేయించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. శనివారం సీఎంతో నీటిపారుదల శాఖ అధికారులు భేటీ కాగా, నెల రోజుల్లో సమగ్ర నివేదిక తయారు చేయాలని తెలిపారు. పోలవరం నిర్మాణంతో భద్రాచలం ఆలయానికి ఏర్పడే ముప్పుపై సమగ్ర అధ్యయనం చేయాలంటూ సీఎం రేవంత్ ఆదేశించారు. 2022లో 27 లక్షల క్యూసెక్కుల వరద నీరు వచ్చినప్పుడు

మిగతా 2 లో

## అక్షరం మార్పు కోసం అక్షరాల ₹1000 కోట్ల ఖర్చా..!




ఆరు గ్యారెంటీల అమలుకు దిక్కులేదు

ఆగమేఘాల మీద అక్షరం మార్చా..?

కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ విమర్శలు

హైదరాబాద్, జనవరి 04 (తీన్మార్ న్యూస్): నవ్విపోదురు గాక నాకేటి సిగ్గు అన్నట్లుగా అక్షరం మార్పు కోసం అక్షరాల 1000 కోట్ల ఖర్చా.. చేస్తారా అంటూ కాంగ్రెస్ ప్రభుత్వం పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. రైతు భరోసా ఇచ్చింది లేదు రుణమాఫీ సక్కగా చేసింది లేదు పెన్షన్ పెంచింది లేదని విమర్శించారు. ఆరు గ్యారెంటీల అమలుకు దిక్కులేదు

మిగతా 2 లో



Government of Telangana

eProcurement

Awarded Details

Name of Work Modification of Registration and driving license with state code TS to TG for transport department

Current Tender Details

| | | | |
|---|---|---|---|
| Tender ID | 534248 | Enquiry/IFB/Tender Notice Number | TGTS/HWP1/TD/011/2024 |
| Name of Work | Modification of Registration and driving license with state code TS to TG for transport department | | |
| Tender Category | Products | Tender Evaluation Type | Tender Wise |
| Tender Type | OPEN - NCB | Estimated Contract Value | 0 |
| Bid Submission Start Date & Time | 08/08/2024 05:30 PM | Bid Submission Closing Date & Time | 16/08/2024 04:00 PM |

Awarded Value

13786650 Crs

13786650 Crs

Awarded Details

| ...er No | Awarded to | Awarded on | Awarded Value |
|---|---|---|---|
| ...HWP1/TD/011/2024 | SHREENATH SMART TECHNOLOGIES PVT. LTD. | 22/10/2024 | 13786650 Crs |
| ...HWP1/TD/011/2024 | SHREENATH SMART TECHNOLOGIES PVT. LTD. | 22/10/2024 | 13786650 Crs |



## ఊపందుకున్న హెచ్ఎంపీవీ వైరస్ విజృంభన వార్తలు

ఈ నేపథ్యంలో అప్రమత్తమైన తెలంగాణ ఆరోగ్య శాఖ

ఈ మేరకు ముందస్తు జాగ్రత్త చర్యలు విడుదల

తెలంగాణ బ్యూరో, జనవరి 04 (తీన్మార్ న్యూస్): చైనాలో మరో ప్రాణాంతకమైన హెచ్ఎంపీవీ వైరస్ విజృంబిస్తోందని వార్తలు ఊపందుకున్నాయి. ఈ నేపథ్యంలో తెలంగాణ ఆరోగ్య శాఖ అప్రమత్తమైంది. ఈ హెచ్ఎంపీవీ వైరస్ వ్యాప్తి చెందకుండా పాటించాల్సిన ముందస్తు జాగ్రత్త చర్యలు ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్ విడుదల చేశారు. ఇందులో చైనాలో

మిగతా 2 లో

## తత్కాల్ ఒక్క రోజులోనే ఇస్తం

రీజినల్ పాస్ పోర్ట్ సెంటర్ డైరెక్టర్ స్నేహజ

2024లో 7.85 లక్షల పాస్ పోర్టులు జారీ చేశామని వెల్లడి

2024 వార్షిక నివేదిక విడుదల



తెలంగాణ బ్యూరో, జనవరి 04 (తీన్మార్ న్యూస్): ఇక నుంచి దరఖాస్తు చేసుకున్న ఐదు రోజుల్లోనే పాస్ పోర్ట్ జారీ చేస్తామని సికింద్రాబాద్ రీజినల్ పాస్ పోర్ట్ సెంటర్ డైరెక్టర్ స్నేహజ తెలిపారు. తత్కాల్ పాస్ పోర్ట్ ఒక్క రోజులోనే

మిగతా 2 లో



## కొత్త రేషన్ కార్డులకై ఎదురు చూస్తోన్న వారికి శుభవార్త

జనవరి 26 నుండి రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డులు జారీ

ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డి కీలక ప్రకటన

హైదరాబాద్, జనవరి 04 (తీన్మార్ న్యూస్): ఎంతో కాలంగా కొత్త రేషన్ కార్డుల కోసం ఎదురు చూస్తోన్న వారికి సీఎం రేవంత్ రెడ్డి శుభవార్త చెప్పారు. కొత్త రేషన్ కార్డుల జారీపై ఆయన కీలక ప్రకటన చేశారు. 2025, జనవరి 26వ తేదీ

మిగతా 2 లో

## సమస్యలను పరిష్కారానికి హైడ్రా గ్రీవెన్స్

అక్రమదారుల "కట్టడాల" గుండెలో మొదలైన భయం

జనవరి 6 నుంచి ప్రారంభంకానున్న కార్యక్రమం



హైదరాబాద్, జనవరి 04 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్ లో హైడ్రా ప్రారంభం అయినప్పటి నుంచి అక్రమ కట్టడాల గుండెలో భయాన్ని పుట్టిస్తున్నది. మరోవైపు ఆక్రమణలపై హైడ్రా మరింత దూకుడుగా ముందుకు పోతోంది. అయితే హైడ్రా మరో కీలక నిర్ణయం తీసుకుంది. సమస్యలను పరిష్కరించేందుకు హైడ్రా గ్రీవెన్స్‌ను ఏర్పాటు

మిగతా 2 లో



## వ్యవసాయ యోగ్యమైన భూములకు రైతు భరోసా

రైతు భరోసా స్కీమ్‌పై సీఎం రేవంత్ కీలక ప్రకటన

హైదరాబాద్, జనవరి 04 (తీన్మార్ న్యూస్): రైతు భరోసా స్కీమ్‌పై సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. రాష్ట్రంలో వ్యవసాయ యోగ్యమైన భూములన్నింటికీ రైతు భరోసా స్కీమ్ వర్తింపజేస్తామని ఆయన ప్రకటించారు. సాగు చేయని భూములకు రైతు భరోసా ఇవ్వమని స్పష్టం చేశారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చిన జనవరి 26వ తేదీ నుండి ఈ స్కీమ్ అమలు చేస్తామని ప్రకటించారు. రైతు భరోసా స్కీమ్ కింద రైతులకు ఏడాదికి ఒక ఎకరానికి రూ.12 వేల ఆర్థిక సహాయం

మిగతా 2 లో

## ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టనున్న కేంద్ర బడ్జెట్ 2025

ఆర్థిక భారాన్ని తగ్గించే చర్యలకై ఆసక్తిగా మధ్యతరగతి కుటుంబాలు



కేంద్రం ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి 1వ తేదీన కేంద్ర బడ్జెట్ 2025ను ప్రవేశపెట్టనున్న సంగతి మీకు తెలిసందే. అయితే భారతదేశంలోని మధ్యతరగతి, ముఖ్యంగా జీతాలు పొందే వారికీ ఈ బడ్జెట్ పై ఎక్కువ అంచనాలు ఉంటాయి. మధ్య తరగతి కుటుంబాలు బడ్జెట్ సమయంలో ఆర్థిక భారాన్ని తగ్గించే చర్యలు ఇంకా మంచి జీవనం అందించే చర్యల కోసం ఆసక్తిగా చూస్తుంటారు.

న్యూ ఢిల్లీ, జనవరి 04 (తీన్మార్ న్యూస్): మధ్యతరగతి అనేది దేశ జనాభా మాత్రమే కాదు, దేశ వెన్నుముక్కకి ప్రాతినిధ్యం వహిస్తుంది. ఇంకా ఆర్థిక స్థోమత ఇంకా అవకాశాల మధ్య వీరు కలలు

మిగతా 2 లో



## టిజిబీ కస్టమర్ సర్వీసుల్లో మార్పులు

ఏటీఎం, ఆన్లైన్ సేవలకై శాఖను సంప్రదిస్తే సమస్య సాల్వ్

హైదరాబాద్, జనవరి 04 (తీన్మార్ న్యూస్): దేశంలోని అతిపెద్ద గ్రామీణ బ్యాంకుల్లో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఒకటి. అయితే ఇంతకు ముందు ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ లో ఉన్న తెలంగాణలోని బ్యాంకు శాఖలన్నింటిని టీజీబీలో విలీనం చేశారు. జనవరి 1, 2025 నుంచి విలీనం అమల్లోకి వచ్చింది. ఈ క్రమంలో తెలంగాణ

మిగతా 2 లో



## అసైన్డ్ భూముల అన్యాక్రాంతంపై ప్రభుత్వం సీరియస్

పేద భూములు పెద్దల పంచనకు చేరాయనే ఆరోపణలు

భూ భాగోతాలపై కలెక్టర్ ఆరాతీయడంతో కలకలం

.. వివరాలు 2లో

## అతి త్వరలో అందుబాటులోకి చర్లపల్లి రైల్వే స్టేషన్

430 కోట్ల రూ. తో ఆధునిక సదుపాయాలతో ఏర్పాటు

మూడు రైల్వేస్టేషన్లపై తగ్గనున్న ప్రయాణికుల భారం



చర్లపల్లి, జనవరి 04 (తీన్మార్ న్యూస్): అన్ని పనులు పూర్తి చేసుకొనీ ప్రజలకి ఆదుబాటులోకి వచ్చేందుకు సిద్ధం అయింది చర్లపల్లి రైల్వే స్టేషన్. జంట నగరలో రైళ్లు ప్రధానంగా మూడు ప్రధాన టెర్మినల్స్ అయిన

మిగతా 2 లో



## జిల్లాల కలెక్టర్లతో మంత్రి పొన్నం వీడియో కాన్ఫరెన్స్

గ్రామగ్రామాన రహదారి భద్రతపై అవగాహన కల్పనకు సూచన

హైదరాబాద్, జనవరి 04 (తీన్మార్ న్యూస్): జిల్లాల కలెక్టర్లతో మంత్రి పొన్నం ప్రభాకర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలలో భాగంగా తెలంగాణలో గ్రామగ్రామాన రహదారి భద్రతపై అవగాహన కల్పించాలని సూచించారు. తెలంగాణలో ప్రతి రోజూ రోడ్డు ప్రమాదాల్లో 20 మంది మరణిస్తున్నారని దానిని పూర్తిగా తగ్గించడానికి అందరూ కలిసి పని చేయాలని

మిగతా 2 లో

తీన్మార్
తెలుగు దినపత్రిక

# ఆర్థికంగా బలపడుతున్న భారత్


భారత్ బలపడుతోంది. ఆర్థిక శక్తిగా ఎదుగుతోంది. కొవిడ్‌తో కల్లోలంగా మారిన భారత ఆర్థిక వ్యవస్థ తిరిగి గాడిన పడుతోంది. ప్రపంచంలో అత్యధిక వేగంతో ఎదుగుతున్న ఆర్థిక వ్యవస్థగా భారత నిలవనుంది. పలు రంగాలూ మెరుగైన పనితీరు కనబరుస్తున్నాయి. ముఖ్యంగా నవంబర్ నెలలో కోర్ సెక్టార్ గణాంకాలు 4.3 శాతంగా నమోదయ్యాయి. న్యూ ఇయర్ సందర్భంగా, దేశం ఆర్థిక రంగంలో ఉపశమనం కలిగించే వార్త ఇది. నవంబర్ 2024లో కోర్ సెక్టార్ 4 నెలల గరిష్ట స్థాయికి చేరుకుంది. నవంబర్ నెలలో కోర్ సెక్టార్ గణాంకాలు 4.3 శాతంగా నమోదయ్యాయి. అక్టోబర్ నెలలో ప్రధాన రంగాలు 4 శాతం దిగువన కనిపించాయి. గత ఏడాది ఇదే కాలంలో ఈ సంఖ్య దాదాపు 8 శాతంగా ఉంది. ప్రభుత్వం వివిధ కోర్ సెక్టార్ గణాంకాలను వెల్లడించింది. ఫార్మాస్యూటికల్స్, బయోటెక్నాలజీ, డిఫెన్స్, న్యూక్లియర్ ఎనర్జీ, స్పేస్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మరియు క్వాంటం కంప్యూటింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, బ్లాక్‌చెయిన్ వంటి అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలలో తన ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తూ 2024 సంవత్సరం భారతదేశానికి కీలకమైన సంవత్సరంగా గుర్తింపునిచ్చింది. పరివర్తన విధానాలు, ఆవిష్కరణలు భారతదేశాన్ని ప్రపంచవ్యాప్తంగా నాయకత్వ స్థానానికి నడిపించాయి. స్థిరమైన, సమ్మిళిత వృద్ధికి దోహదపడ్డాయి. ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్ (ఖఐఎ), బల్క్ డ్రగ్ పార్క్స్ వంటి కార్యక్రమాల ద్వారా ఆధారితమైన 2024తో ముగిసిన దశాబ్దంలో భారతదేశ ఔషధ ఎగుమతులు 15 బిలియన్ల డాలర్ల నుండి 28 బిలియన్ డాలర్లకు పెరిగాయి. బయోటెక్నాలజీ 2014లో 10 బిలియన్ల నుండి 2024లో జూఆ 130 బిలియన్లకు 13 రెట్లు విస్తరించింది. 2030 నాటికి 300 బిలియన్ డాలర్లు లక్ష్యంగా పెట్టుకుంది. 2024లో పురోగతిలో భారత్ మొట్టమొదటి స్వదేశీ యాంటీబయాటిక్, నాఫిత్రోమైసిన్, డ్రగ్-రెసిస్టెంట్ న్యుమోనియాకు వ్యతిరేకంగా విప్లవాత్మక చికిత్సను అందిస్తోంది. క్యాన్సర్ కోసం దేశంలోనే మొట్టమొదటి స్వదేశీ అంఖీ-ు సెల్ థెరపీ అయిన ఔవలీఅంఖీ19 అందుబాటులోకి వచ్చింది. 30 సంవత్సరాల తర్వాత పెన్సిలిన్ ఉ ఉత్పత్తిని పునఃప్రారంభించడం భారతదేశ ఔషధాల స్వయం-విశ్వాసాన్ని బలపరిచింది. ప్రపంచవ్యాప్తంగా, ఔషధ సరఫరా సవాళ్లను పరిష్కరించడానికి భారతదేశం దక్షిణ కొరియా, అమెరికా, జపాన్, ఇఐ లతో పాటు బయోఫార్మాస్యూటికల్ అలయన్స్‌లో చేరింది. విప్లవాత్మక సంస్కరణలు 2024లో దేశీయ ఉత్పత్తిని రికార్డు స్థాయిలో రూ. 1.27 లక్షల కోట్లకు పెంచాయి. ఎగుమతులు 30 రెట్లు పెరిగాయి. ఇక నవంబర్ 2024లో ఎనిమిది ప్రధాన మౌలిక సదుపాయాల రంగాల ఉత్పత్తి 4.3 శాతం క్షీణించింది. విశేషమేమిటంటే అక్టోబర్‌లో ఈ సంఖ్య 3.7 శాతంగా నమోదైంది. నెలవారీ ప్రాతిపదికన, ఈ రంగాల ఉత్పత్తి వృద్ధి నవంబర్‌లో నాలుగు నెలల గరిష్ట స్థాయికి చేరుకుంది. మరోవైపు, ఏడాది క్రితం ఇదే నెలలో ఇది 7.9 శాతంగా ఉంది. అంటే వార్షిక ప్రాతిపదికన కోర్ సెక్టార్‌లో పెద్ద క్షీణత కనిపించింది. నవంబర్ 2024లో ముడి చమురు, సహజ వాయువు ఉత్పత్తి క్షీణించింది. బొగ్గు 7.5 శాతం, రిఫైనరీ ఉత్పత్తులు-7.5 శాతం, ఎరువులు-2.9 శాతం, ఉక్కు రెండు శాతం, విద్యుత్ ఉత్పత్తి వృద్ధి 4.8 శాతం, నమోదైంది. గతేడాది నవంబర్‌లో బొగ్గు ఉత్పత్తి 10.9 శాతం, రిఫైనరీ ఉత్పత్తులు 12.4 శాతం, ఎరువులు 3.3 శాతం, ఉక్కు 9.7 శాతం, విద్యుత్ 5.8 శాతం. సమీక్షలో ఉన్న నెలలో, సిమెంట్ ఉత్పత్తి పెరుగుదల వేగం 13 శాతానికి పెరిగింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్-నవంబర్ మధ్యకాలంలో కీలకమైన మౌలిక రంగాల వృద్ధి రేటు 4.2 శాతంగా ఉంది. గత ఆర్థిక సంవత్సరం ఇదే కాలంలో ఇది 8.7 శాతంగా ఉంది. ఎనిమిది ప్రధాన ప్రాథమిక పరిశ్రమలలో బొగ్గు, ముడి చమురు, సహజ వాయువు, రిఫైనరీ ఉత్పత్తులు, ఎరువులు, ఉక్కు, సిమెంట్, విద్యుత్ ఉన్నాయి. పారిశ్రామిక ఉత్పత్తి సూచీ (ఐఐపీ)లో 40.27 శాతం వాటాను కలిగి ఉంది. చీఫ్ ఎకనామిస్ట్, అదితి నాయర్, కోర్ సెక్టార్ పనితీరులో క్రమానుగత పెరుగుదల, ముఖ్యంగా సిమెంట్ ఉత్పత్తిలో బలమైన వృద్ధికి కారణమైందని అన్నారు. నవంబర్ 2024లో ఎఐఖ 5-7 శాతం వృద్ధి చెందుతుందని మేము భావిస్తున్నామని, ఇది ప్రధానంగా వేగవంతమైన మౌలిక సదుపాయాల రంగం వృద్ధి నుండి ప్రయోజనం పొందుతుందని ఆయన అన్నారు. కొత్త ఏడాది ఐటీ రంగానికి కలిసొచ్చేలా ఉంది. ఐటీ ఉద్యోగ నియామకాల్లో దాదాపు 20 శాతం వృద్ధి కనిపించే అవకాశం ఉందని హ్యూమన్ రిసోర్సెస్ (హెచ్‌ఆర్) ప్లాట్‌ఫామ్ ఫస్ట్‌మెరిడియన్ బిజినెస్ సర్వీసెస్ తెలిపింది. 2024 ఏడాది మొత్తం ఒక్కసారి కలియజూస్తే.. వేగవంతమైన డిజిటల్ పరివర్తన, అభివృద్ధి చెందుతున్న టెక్ ఉద్యోగ ప్రొఫైల్‌ను గమనించవచ్చు. దీని ప్రభావంతో ఐటీ ఉద్యోగాలకు డిమాండ్ భారీగా పెరిగింది. దీంతో 2025లో కొత్త ఉపాధి అవకాశాలలో ఇంటియన్ ఎ, టెక్ ఎకోసిస్టంలో 17 శాతం వృద్ధి ఖాయం అని ఫస్ట్‌మెరిడియన్ బిజినెస్ సర్వీసెస్ నివేదిక వెల్లడించింది. ఫస్ట్‌మెరిడియన్ బిజినెస్ సర్వీసెస్ సీఈఓ, ఐటీ స్టాఫింగ్ సునీల్ నెహ్రా మాట్లాడుతూ.. కోవిడ్ సంక్షోభం తర్వాత ఐటీ రంగం తిరిగి ఊపందుకుంది. 2025లో మరింత వృద్ధి కొనసాగుతుంది. అదే సమయంలో అప్లికేషన్ డెవలపర్‌లు, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు, ఆవలూజూబ ఇంజనీర్లు, ంఎ, ఓఒ, సైబర్ వంటి ప్రొఫైల్‌లలో సగటున 20 శాతం పెరుగుదల ఖాయమని తెలిపారు. దీనితోపాటు 2024లో ట్రెండ్ సృష్టించిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ంఎ) 2025లో మరింత వేగవంతంగా అభివృద్ధి చెందుతుందని నెహ్రా పేర్కొన్నారు. ఈ రంగంలో డేటా అనలిస్ట్‌లు, డేటా ఇంజనీర్లు, డేటా సైంటిస్టులు వంటి ఇతర ప్రొఫైల్స్‌కు అధిక డిమాండ్ రానుంది. 2028 నాటికి ఒక్క ఉవని-ంఎ ఇండస్ట్రీలోనే ఏకంగా 10 లక్షల కొత్త ఉద్యోగావకాశాలు సృష్టిస్తుందని ఆయన అంచనా వేశారు. జెనరేటివ్ ంఎ ఇంజనీర్, అల్గారిథమ్ ఇంజనీర్, ంఎ సెక్యూరిటీ స్పెషలిస్ట్ వంటి ఉవని-ంఎ జాబ్స్‌కు వేతనాలు గతేడాది కంటే భారీగా పెరుగుతాయని పేర్కొన్నారు. ఇది దేశ జీడీపీలో 25-30 శాతం పెరుగుదలను సూచిస్తుంది.

# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు చర్యలు చేపట్టాలి

**- రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, జనవరి 04 (తీన్మార్ న్యూస్): రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలని రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. శనివారం హైదరాబాద్ నుండి రవాణా శాఖ ప్రత్యేక కార్యదర్శి వికాస్ రాజ్ తో కలిసి రోడ్డు భద్రతా ప్రమాణాలు, మాసో త్సవాలు నిర్వహణ తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రత ప్రమాణాలపై అవగాహన కల్పించేలా రోడ్డు భద్రత మాసోత్సవా లను విజయవంతంగా నిర్వహించాలని మంత్రి తెలిపారు. రోడ్డు భద్రత, ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని ఈ నెల మొత్తం రహదారి భద్రతా మాసోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖలను భాగస్వామ్యం చేస్తూ అవగాహన కార్యక్రమాలు క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరేలా కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాల అవగాహన కార్యక్రమాలు ప్రతి గ్రామంలో నిర్వహించాలని అన్నారు. విద్యార్థులకు రోడ్డు భద్రతపై పై అవగాహన కల్పించేందుకు ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. సంక్రాంతి సెలవుల తర్వాత విద్యార్థులచే మండల, జిల్లా కేంద్రాల్లో భారీ ర్యాలీలు నిర్వహించాలని తెలిపారు. ఆర్ అండ్ బీ, పంచాయతీ రాజ్ శాఖల అధికారులు తమ పరిధిలో రహదారి భద్రతా కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. రవాణా, పోలీస్, విద్యా, ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్ శాఖల అధికారులు సమన్వయంతో రహదారి భద్రతా కార్యక్రమాలు విజయవంతం చేయాలని



సూచించారు. ప్రకృతి విపత్తులు, వ్యాధుల కంటే రహదారుల ప్రమాదా లల్లో అధికసంఖ్యలో ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని, ఇది చాలా బాధాకరమని ప్రతి ఒక్కరూ భాద్యతగా ప్రమాదాల నియంత్రణకు కృషి చేయాలని స్పష్టం చేశారు. రహదారి భద్రతపై పాఠ్యపుస్తకాలలో పొందుపరిచేలా చూస్తామని తెలిపారు. రహదారి భద్రత నియమాలను పాటించని వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని, అవసరమైతే లైసెన్స్ రద్దు చేసి భవిష్యత్తులో లైసెన్స్ జారీ చేసేందుకు అవకాశం లేకుండా సాఫ్ట్వేర్ రూపొందించనున్నట్లు తెలిపారు. రోడ్డు భద్రత ప్రమాణాల కార్యక్రమాలలో మంత్రులు, ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేస్తూ విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాల అవగాహన కార్యక్రమాల్లో హెల్మెట్ వినియోగపు ప్రయోజనాలు, ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ వినియోగించేలా ప్రోత్సహిస్తూ కొంతమందికి హెల్మెట్ పంపిణీ చేయాలని, ఈ కార్యక్రమాలను సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ విస్తృతంగా చేపట్టాలని శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మహిళల ప్రయాణికుల సంఖ్య పెరిగిన మార్గాలలో బస్సు సర్వీసులు పెంచాలని అన్నారు. పాఠశాలలో రోడ్డు భద్రత ప్రమాణాలపై పోటీ పరీక్షలు నిర్వహించాలని అన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలలో పిల్లలకు మెస్ చార్జీలు పెంచామని, విద్యార్థులకు నాణ్యమైన, పోషకాలతో కూడిన ఆహారం అందించే విధంగా అధికారు లు చర్యలు తీసుకోవాలని అన్నారు. పిల్లలకు అందించే ఆహార నాణ్యత ను కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఇతర శాఖల అధికారులు తనిఖీ చేయాలని సూచించారు. హాస్టళ్లకు నిత్యావసర వస్తువులు సరఫరా చేసే కాంట్రాక్టర్లకు బిల్లులు జాప్యానికి తావులేకుండా త్వరగా చెల్లిస్తున్నా మని, నాణ్యత విషయంలో రాజీ పడొద్దని పేర్కొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ఆర్టిఓ, వైద్య, పంచాయతి రాజ్, జాతీయ రహదారులు, ఆబ్కారీ తదితర శాఖల అధికారులతో మాట్లాడుతూ జనవరి నెల మొత్తం రోడ్డు భద్రతా మాసోత్సవాలను నిర్వహించాలని ఆదేశించారు. అజాగ్రత్త, అధిక స్పీడు, వేగా నియంత్రణ లేకపోవడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని నిరంతరం తనిఖీలు చేయాలని తెలిపారు. వాహనాలు నడిపే ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రత ప్రమాణాలు, పాటించాల్సిన నియమ నిబంధనలపై. అవగాహన కల్పించాలని అన్నారు. రోడ్ల పై ప్రమాదాలు జరిగినప్పుడు బాధితులను అత్యవసర వైద్య సేవలకు ఆసుపత్రులకు తీసుకెళ్లాలనే ఒక ప్రణాళిక ఉండాలని, దీనిని పై అవగాహన కల్పించాలని అధికారులకు ఆయన సూచించారు. జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసిన రోడ్ సేఫ్టీ కౌన్సిల్ సమావేశం నిర్వహించి, ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్స్ గుర్తించి రక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కలిగి ఉండేందుకు వివిధ పోటీలు నిర్వహించాలని తెలిపారు. సైన్ బోర్డులు ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. యూనిసెఫ్ మార్గదర్శకాల ప్రకారం కాటారం, భూపాలపల్లి రెవెన్యూ డివిజన్ల వారిగా చిల్డ్రన్ ట్రాఫిక్ అవేర్ నెస్ పార్క్ ఏర్పాటు కు చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్టిఓ సంధాని, వైద్యాదికారి డాక్టర్ మధుసూదన్, డీఈఓ రాజేందర్, పీఆర్, ఆర్ అండ్ బి, జాతీయ రహదారుల ఇంజినీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల సర్వేను నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలి

**ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రగతి పై సమీక్ష**
**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**





ములుగు జిల్లా, జనవరి 04 (తీన్మార్ న్యూస్): ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల సర్వేను అత్యంత పారదర్శకంగా నిర్వహించి నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే పురోగతిని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు లతో కలసి సమీక్షించి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన లబ్ధిదారులకు లబ్ధి చేకూర్చేందుకు మొబైల్ యాప్ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. క్షేత్రస్థాయిలో ఇబ్బందులు, ఇప్పటివరకు సేకరించిన వివరాలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసిన వివరాల గురించి అధికారులతో తెలుసుకున్నారు. వివరాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. తక్కువగా ఇందిరమ్మ ఇళ్ల సర్వే నమోదులో వెనుకంజలో ఉన్న మండలాల ప్రత్యేక అధికారులు ప్రత్యేకహొశ్రద్ధ తీసుకుని త్వరగా పూర్తి అయ్యేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. అన్ని గ్రామస్థాయిలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పూర్తి చేయాలన్నారు. పీఎం ఆవాస్ యాప్‌లో సర్వేయ ర్లు ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరించి తప్పిదాలకు తావులేకుండా వివరాలను సేకరించి ఇందిరమ్మ యాప్‌లో లాగిన్ అయ్యి వివరాలను పక్కాగా నమోదు చేయాలన్నారు. నిర్ణీత గడువులోగా సర్వేను పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అంతకుముందు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలు తీరు క్లస్టర్ల వారిగా పని దినాలు, చేపడుతున్న పనులు, తదితర అంశాల పై కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, ఆర్డీఓ, మండల ప్రత్యేక అధికారులు, ఎపిడి, ఎంపిడిఓ లు, ఎం పి ఓ,లతో సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ నర్సరీలు, వనమహోత్సవం, తదితర అంశాల పై అన్ని మండలాల ఎంపిడిఓ లు ఆయా మండలాల్లో సాధించిన లక్ష్యాల ను అడిగి తెలుసుకున్నారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద నిర్దేశించిన లక్ష్యాలను గడువు లోగా పూర్తి చేయాలనీ ఆదేశించారు. జిల్లాలో మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజి, శ్రీనిధి ద్వారా అర్హత కలిగిన సంఘాలకు రుణాలనువచ్చే జనవరి 31 లోగా టార్గెట్ ప్రకారం రుణాలను పంపిణీ చేపట్టాలని తెలిపారు. లక్ష్యానికి అనుగుణంగా పంపిణీ చేయాలని తెలిపారు. అదే విధంగా రుణాల పంపిణీ తో పాటు రికవరీ వంద శాతం చేయాలని తెలిపారు. క్షేత్ర స్థాయి సిబ్బందితో సమీక్షించాలని, రికవరుల పై ప్రత్యేక శ్రద్ధ కనబరాచాలని తెలిపారు. ఈ సందర్భంగా ఆయా మండలాల్లో సాధించిన లక్ష్యాల ను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సమావేశంలో ఆర్డీఓ వెంకటేష్, ఎల్డిఎం, ఏ పి డి, మండల ప్రత్యేక అధికారులు, తహశీల్దార్లు, ఎంపిడి ఓ లు, ఎం పి ఓ లు, ఏ పి ఓ లు, ఏ పి ఎంలు, సి సి లు, ఎస్ బి ఎం, టి ఎ లు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు

**- రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్**
**- రోడ్డు భద్రత ప్రమాణాలపై విస్తృత ప్రచారం కల్పించాలి**
**- జిల్లా హెడ్ క్వార్టర్ లో పిల్లలచే రొడ్డు భద్రతా ప్రమాణాల పై భారీ ర్యాలీ**



మహబూబాబాద్ జిల్లా, జనవరి 04 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రత ప్రమాణాలపై అవగాహన కల్పించేలా రోడ్డు భద్రత మాసోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ హైదరాబాద్ నుంచి రోడ్లు భవనాల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ తో కలిసి రోడ్డు భద్రత మాసోత్సవాల నిర్వహణ పై జిల్లా కలెక్టర్లు, ఎస్పీ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ గతంలో కేంద్ర ప్రభుత్వం రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహించేదని, దీని ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని నేడు రొడ్డు భద్రతా మాసోత్సవం చేపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి శాఖను భాగస్వామ్యం చేస్తూ వినూత్నంగా ప్రజలకు చేరేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాల పై వేడుకలను ప్రతి గ్రామంలో జరగాలని అన్నారు. పిల్లల్లో రొడ్డు భద్రతా ప్రమాణాల పై అవగాహన కల్పించేందుకు ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. సంక్రాంతి సెలవుల తర్వాత విద్యార్థులచే ప్రతి జిల్లా , మండల హెడ్ క్వార్టర్ లో భారీ ర్యాలీ చేపట్టాలని అన్నారు. ఆర్ అండ్ బీ, పంచాయతీ రాజ్ శాఖ తమ పరిధిలో రొడ్డు భద్రతా ప్రమాణాల కార్యక్రమాలు జరగాలని అన్నారు. రవాణా శాఖ, పోలీస్ శాఖ, విద్యాశాఖ, రొడ్డు భవనాలు, పంచాయతీ రాజ్ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ రోడ్డు భద్రత కార్యక్రమాలు విజయవంతం చేయాలని అన్నారు. భారీ తుఫాన్లు, వరదలు, రోగాల వల్ల పోయే ప్రాణాల కంటే ప్రమాదంలో అధికంగా ప్రాణాలు కోల్పోతున్నామని, రొడ్డు ప్రమాదాల నియంత్రణకు మనమంతా కలిసి పని చేయాలని అన్నారు. రొడ్డు భద్రతా ప్రమాణాలను పిల్లల సిలబస్ లో కూడా పెట్టెలా చూస్తామని అన్నారు. రోడ్డు భద్రత నియమాలను పాటించని వారి లైసెన్స్ రద్దు చేసి భవిష్యత్తులో జారీ చేసేందుకు వీలు లేకుండా సాఫ్ట్వేర్ రూపొందించేందుకు ప్రయత్నిస్తున్నామని, ప్రతి ఒక్కరు నిబంధనలు పాటించాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాల కార్యక్రమాలకు విస్తృత ప్రచారం ఉండాలని, స్థానిక మంత్రులు, ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాల అవగాహన కార్యక్రమాల్లో హెల్మెట్ వినియోగం వల్ల కలిగే లాభాలను విస్తృతంగా ప్రచారం చేయాలని, ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ వినియోగించేలా ప్రోత్సహిస్తూ కొంతమందికి హెల్మెట్ పంపిణీ చేయాలని, ఈ కార్యక్రమాలను సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. మహిళల ప్రయాణికుల సంఖ్య పెరిగిన మార్గాలలో బస్సులు పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి అన్నారు. రవాణా శాఖ అధికారులు దొడ్డు భద్రతా కార్యక్రమాలను ముందుండి నిర్వహించాలని, పాఠశాలలో రోడ్డు భద్రత ప్రమాణాలపై పోటీ పరీక్షలు నిర్వహించాలని అన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలలో పిల్లలకు మెస్ చార్జీలు పెంచామని, వారికి రుచికరమైన నాణ్యమైన ఆహారం అందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. పిల్లలకు అందించే ఆహార నాణ్యతను కలెక్టర్లు, ఉ న్నతాధికారులు తనిఖీ చేయాలని, ఆహార సరఫరా చేసే కాంట్రాక్టర్లకు బిల్లులు త్వరగా చెల్లిస్తున్నామని, నాణ్యత అంశంలో ఎక్కడ రాజీ ఉండవద్దని అన్నారు. రోడ్డు భవనాల శాఖ స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్ మాట్లాడుతూ జనవరి నెల మొత్తం రోడ్డు భద్రత ప్రమాణాల కార్యక్రమాలను నిర్వహించాలని అధికారులకు తెలిపారు. ప్రస్తుత సమాజంలో జరిగే రొడ్డు ప్రమాదాలలో 75 శాతం డ్రైవర్ తప్పుల వల్ల జరుగుతున్నాయని అన్నారు. రాష్ట్రంలోని వాహనాలు నడిపే ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రత ప్రమాణాలు, పాటించాల్సిన నియమ నిబంధనల పై అవగాహన కల్పించాలని అన్నారు. రోడ్ల పై ప్రమాదాలు జరిగినప్పుడు అంబులెన్స్ ఏ ఆసుపత్రికి తీసుకుని రావాలి ఒక ప్రణాళిక ఉండాలని, దిని పై అవగాహన కల్పించాలని అధికారులకు ఆయన సూచించారు. ప్రతి జిల్లా స్థాయిలో ఉన్న రోడ్ సేఫ్టీ కౌన్సిల్ సమావేశం నిర్వహించి, ఆక్సిడెంట్ ప్రోన్ ఏరియా గుర్తించాలని, అక్కడ అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రతి పాఠశాల పరిసరాలలో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు చిన్నతనం నుంచి ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన ఉండాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాలపై లోకల్ ఎఫ్.ఎం రేడియో, కేబుల్ చానల్స్ లో టెలికాస్ట్ అయ్యేలా చూడాలని అన్నారు. రోడ్లు భవనాల శాఖ, పంచాయతీ రోడ్లు, జాతీయ రహదారుల్లో అవసరమైన సైన్ బోర్డులు ఉండేలా జిల్లా రవాణా శాఖ అధికారి పర్యవేక్షించాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్సో జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ నాథన్ కెకన్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీరబ్రహ్మాచారి, ఈఈ రోడ్లు భవనాల భీమ్లా నాయక్, రవాణా శాఖ అధికారి జైపాల్ రెడ్డి, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ నరసింహస్వామి, జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.రవీందర్ రెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు, జిల్లాలో ప్రమాద స్థలాలను గుర్తించాలని, రోడ్డు భద్రత మాస ఉత్సవాలపై క్షేత్రస్థాయిలో విద్యాసంస్థలు , బహిరంగ ప్రదేశాలు, డ్రైవర్స్ యూనియన్ స్వచ్ఛంద సంస్థలు, తదితరులతో కలిసి విస్తృత ప్రచారం నిర్వహించేందుకు పక్క ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు.

# మెగా జాబ్ మేళా సద్వినియోగం చేసుకోవాలి

**జాబ్ మేళా పోస్టర్ల ఆవిష్కరణ**

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**



ములుగు జిల్లా, జనవరి 04 (తీన్మార్ న్యూస్): జిల్లా గ్రామీణాభివృద్ధి – ఈజీ ఎం ఎం హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళా సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలుపుతూ శనివారం కలెక్టర్ తన ఛాంబర్లో జాబ్ మేళా పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రసిద్ధిగాంచిన 50 ప్రైవేటు కంపెనీల నుండి ఈనెల 7న పి ఎస్ ఆర్ గార్డెన్స్ చల్వాయి నందు నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళాకు నిరుద్యోగ యువతీ యువకులు హాజరై వివిధ కంపెనీ లలో ఉద్యోగం పొంది విధంగా, మెగా జాబ్ మేళా సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జీ ఎం. సంపత్ రావు, కలెక్టరేట్ ఏవో రాజ్ కుమార్, డిపిఆర్ఓ రఫిక్, డిపిఎం ఏ.సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# మల్లన్న సాగర్ ఉట్టిదే..

## రేవంత్ రెడ్డి హైదరాబాద్ కు ఆయువు పట్టుగా ఎలా మారుతుంది?

## రైతు భరోసాకు కొర్రీలు పెడుతూ రైతులను అవమానపరుస్తున్నారు



సిద్ధిపేట, జనవరి 04 (తీన్మార్ న్యూస్): మల్లన్న సాగర్ పనికిరాని ప్రాజెక్టు అని అవసరం లేకున్నా మల్లన్న సాగర్ నిర్మించినవు అని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ని విమర్శించ్చిన రేవంత్ రెడ్డి శనివారం హైదరాబాద్ కు 20 టీఎంసీల నీళ్ళు తీసుకుపోవడానికి ప్రతిపాదనలు ఎలా చేశావు రేవంత్ రెడ్డి అని కొండం రవీందర్ రెడ్డి, వైస్ యంపిపి కీసరి పాపయ్య, యంపీటీసీల ఫోరం మాజీ మండల అధ్యక్షులు ఇట్టమేన శ్రీనివాస్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ లు అన్నారు. శనివారం నాడు హరీష్ రావు క్యాంప్ కార్యాలయంలో ప్రెస్ నోట్ విడుదల చేసి మాట్లాడుతూ రైతులకు రైతుభరోసా క్రింద ఎకరానికి 15వేలు ఇచ్చి రైతులను ఆదుకుంటాం మాకు ఓట్లు వేస్తే రైతులకు 15 వేల రైతు భరోసా ఇస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి గద్దెనెక్కినాక తెడ్డు చూపిస్తూ రోజుకో కొర్రి పెడుతూ రైతులను అవహేళన చేస్తున్నాడని వారు మండిపడ్డారు. కాలేశ్వరం ప్రాజెక్టు ఉత్తదేనని మల్లన్న సాగరు అవసరంలేనిది అని మాట్లాడిన రేవంత్ రెడ్డి సంవత్సరానికి 20 టీఎంసీలు నీరును హైదరాబాద్ ప్రజలకు తాగడానికి అందించాలని ఎలా ప్రతిపాదించారో చెప్పాలని అన్నారు.మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ మాజీ ఇరిగేషన్ మంత్రి హరీష్ రావులు ముందు చూపుతో ఈ ప్రాజెక్టులను నిర్మించారని ఒక రోజుతో ఒక కాలంతో పోకుండా శాశ్వతంగా రైతులకు సాగునీరు ప్రజానీకానికి తాగునీరు అందించాలని దృఢ సంకల్పంతో ఈ ప్రాజెక్టులను నిర్మించారని మీలాగా అబద్ధాల మాటలు మాట్లాడుతూ కాలాన్ని వెల్లదీయలేదని ఏ పని చేసిన ప్రజల కోసమే నని ప్రజల కోసం వారు పరితపించారని మీరు మీ స్వలాభాల కోసం పదవుల కోసం పాకులాడుతూ అబద్దపు మాటలతో ప్రజలను మోసం చేసి గద్దెనెక్కావు రేవంత్ రెడ్డి అని వారు అన్నారు ఎలాంటి కొర్రీలు పెట్టకుండా ఆంక్షలు లేకుండా రైతు భరోసా అందించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ లేకుంటే ప్రభుత్వాన్ని మెడలు వంచైనా రైతుబంధు రైతులకు ఇప్పిస్తామని వారు హెచ్చరించారు.

# మహిళా సంఘాల ఆధ్వర్యంలో డైరీ ఏర్పాటుకు నిర్ణయం



హనుమకొండ జిల్లా, జనవరి 04 (తీన్మార్ న్యూస్): శనివారం హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జరిగిన సమీక్ష సమావేశంలో పరకాల నియోజకవర్గంలో మహిళా డైరీ ఏర్పాటు చేయడానికి మహిళా సంఘాల్లో గేదలు ఉండి పాలు పోస్తున్న మహిళలను గుర్తించి వారితో మహిళా డైరీని ఏర్పాటు చేయటానికి గల అవకాశాలపై సమావేశం నిర్వహించారు. దీనిలో భాగంగా పరకాల నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో నిర్వహించిన సర్వేలో వచ్చిన సమాచారం మేరకు ఏ శాఖ వారు ఏం చేయాలనేది చర్చించి వారికి సూచనలు చేయడమైనది. త్వరలో ఎన్ డి సి సి ఎఫ్ ద్వారా డైరీ ఏర్పాటుకు గల అవకాశాలను పరిశీలించి, వారి ఇచ్చిన నివేదిక ప్రకారం డైరీ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎం కుసుం లో భాగంగా సౌరశక్తి ఉత్పత్తి కేంద్రాలు ఏర్పాటుకు సంబంధించి స్థ లా లను త్వరలో ఎంపిక చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ శ్రీనివాస్ మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ వర్గీకరణ సదస్సును

## విజయవంతం చేయండి : తుడుందెబ్బ



ములుగు, జనవరి 04 (తీన్మార్ న్యూస్): శనివారం ములుగు జిల్లా కేంద్రంలోని గ్రామపంచాయతీ సెమినార్ హాల్ యందు ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ జిల్లా స్థాయి సమావేశం జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేష్ అధ్యక్షతన నిర్వహించడం జరిగినది. ఈ యొక్క సమావేశమునకు ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు పుట్ట రవి మాదిగ మరియు తుడుందెబ్బ రాష్ట్ర కార్యదర్శి చింత కృష్ణ మాట్లాడుతూ దేశంలోని వివిధ రాష్ట్రాలలో దళిత గిరిజనుల సంక్షేమ అభివృద్ధి, విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలలో అభివృద్ధి సాధించాలని సుప్రీం కోర్టు ఎస్సీ/ఎస్టీ రిజర్వేషన్ వర్గీకరణ జడ్జిమెంట్ ఇవ్వడం జరిగినది.దీనికి సానుకూలంగా ప్రభుత్వాలు ఉన్నప్పటికీ నేటికీ కూడా దానికి కార్యచరణ రూపు దాల్చలేదు. ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నాయి. అందుకే రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి ఆదివాసీ ప్రజా సంఘాలు, విద్యార్థులు ఎస్సీ/ఎస్టీ రిజర్వేషన్ వర్గీకరణ కొరకు పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. వర్గీకరణ జరిగినప్పుడే ఎస్సీ/ఎస్టీలలో ఉన్నటువంటి నిన్న జాతులకు రిజర్వేషన్ ఫలాలు అంది అభివృద్ధిలో ముందు ఉంటారని పేర్కొన్నారు. అందుకే మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ ఆధ్వర్యంలో 8 జనవరి 2025 రోజున జరుగు సదస్సు కార్యక్రమానికి ఆదివాసి ప్రజలు, ఆదివాసి ప్రజా సంఘాలు, ఆదివాసి మహిళా సంఘం, ఆదివాసి విద్యార్థి సంఘం, మేధావులు తదితరులతో మాన్య శ్రీ మంద కృష్ణ మాదిగ ఉద్యమానికి సంపూర్ణ మద్దతుతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ యొక్క సమావేశానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షులు వట్టం జనార్ధన్, ఆదివాసీ నాయక పోడ్ దెబ్బ ములుగు జిల్లా ఇంఛార్జ్ గుర్రం రామన్న నాయకపోడ్ ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు దళిత రత్న నెమలి నర్సయ్య మాదిగ ములుగు జిల్లా సాధన సమితి జిల్లా అధ్యక్షులు ముంజల భిక్షపతి, నాయకపోడ్ దెబ్బ విద్యార్థి విభాగం రాష్ట్ర కో ఆర్డినేటర్ ఇండ్ల సమ్మయ్య నాయకపోడ్ నియోజక వర్గ ఇంచార్జీ ఏర్ని ధనుంజయ, తుడుందెబ్బ జిల్లా కార్యదర్శి వజ్జ రాజు, ఎంఆర్పీఎస్ జాతీయ నాయకులు ఇరుగు పైడి మహాజన సోషలిస్టు పార్టీ ములుగు జిల్లా ఉపాధ్యక్షులు మా రవీందర్ మాదిగ, పోడుదెబ్బ వాజేడు, వెంకటాపురం మండల అధ్యక్షులు , బానారీ సమ్మయ్య నాయక పోడ్ తుడుందెబ్బ ములుగు మండల నాయకులు కల్తి రంజిత్,వాసం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీణ్ పై సమీక్ష సమావేశం



వరంగల్ జిల్లా, జనవరి 04 (తీన్మార్ న్యూస్): జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీణ్ పై శనివారం సమీక్ష సమావేశం నిర్వహించడమైనది. ఈ సమీక్ష సమావేశం డిఆర్డిఓ కౌసల్య దేవి ఆధ్వర్యంలో నిర్వహించిన సమీక్షా సమావేశానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొని జిల్లాలో ఓడిఎఫ్ అమలు తీరు లో జిల్లా ముందు వరుసలో ఉండాలని జిల్లా కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమం అమలుతీరులో భాగంగా అంతరాలను తొలగించడానికి ప్రతి కాంపొండెంట్ నుంచి గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి పకడ్బందీగా చేయాలని అన్నారు. ఇంటి నుండి తడి పొడి చెత్త వేరు గా సేకరించి ట్రాక్టర్ల ద్వారా సెగ్రిగేషన్ షెడ్లలో తడి చెత్తను పొడి చెత్తను వేరువేరుగా చేయాలని, ప్లాస్టిక్ వ్యర్థాలను గ్రామస్థాయి నుంచి సేకరించి స్క్రాప్ డీలర్లకు అమ్మాలని అన్నారు. ఇంటి నుంచి వచ్చే మురుగునీటి నీ ఫిల్టరేషన్ ద్వారా పరిష్కరించాలని , మురుగు నీటి డ్రైనేజీ చివర్లలో సామూహిక ఫిల్టరేషన్ నిర్మించుటకు చిన్న గ్రామాన్ని ఎంపిక చేసి పైలెట్ ప్రాజెక్టు గా తీసుకుని మురుగునీటి శుద్దీకరణ చేయుటకు సంబంధిత అధికారులను కార్యాచరణ ప్రణాళిక తయారు చేయాలి అని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. స్వచ్ఛ భారత మిషన్ గ్రామీణ కార్యక్రమం పై విస్తృత ప్రచారం చేసి గ్రామాలు, మండలాలు, పరిశుభ్రంగా ఉండేలా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో రామ్ రెడ్డి, పీఈపి ఆర్ ఎంపీడీవోలు, మున్సిపల్ అధికారులు, స్వచ్ఛభారత్ కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

# చలో మానుకోట

**– ఉద్యమకారుల అత్మగౌరవ యాత్ర విజయవంతం చేయాలి**

**– పిలుపునిచ్చిన జిల్లా చైర్మన్ జవ్వాజి శంకర్**



జగిత్యాల, జనవరి 04 (తీన్మార్ న్యూస్): అత్మగౌరం సంక్షేమం కోసం పోరాటం కు పిలుపునిచ్చిన జవ్వాజి శంకర్ ఈ నెల 19న మానుకోటలో జరుగుతున్న ఉద్యమకారుల అత్మగౌరవ యాత్రను విజయవంతం చేయాలని తెలంగాణా ఉద్యమకారుల ఫోరం జగిత్యాల జిల్లా చైర్మన్ జవ్వాజి శంకర్ పిలుపునిచారు. శనివారం జగిత్యాల జిల్లా కేంద్రంలో ఎర్పటుచేసిన విలేకరుల సమావేశంలో జవ్వాజి శంకర్ మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్రానికి అడ్డు పడిన సీమాంధ్ర నాయకులను. మానుకోట కు రాకుండా ఏ విధంగా అడ్డుకొని, ఉద్యమకారులు ఐక్యంగా ఉన్నారో అలాగే మన అత్మగౌరవం సంక్షేమం కోసం ఉద్యమ కారులందరు ఐక్యంగా రాజకీయ పార్టీలకు ఆతితంగా మరో జెఏసీలాగా ఏర్పడి జాతార లగా మానుకోట రాళ్లను ను ముద్దాడి రావాలని శంకర్ పిలుపునిచ్చారు. ఉద్యమ కారులా కు ఉద్యమాలు కోతేమీ కాదు. రైలురోకో, మిలియన్ మార్చ్, చలో అసెంబ్లీ, సాగర హారం, వంట వార్పులు సకాలజనుల సమ్మె చేసినోళ్ళం అని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టో పెట్టిన 250 గజాల ఇంటి స్థలం మరియు జార?ండ్ ప్రభుత్వంఇచ్చినట్టుగా 25000/– పెన్షన్ సౌకర్యం ప్రభుత్వ అమలు చెయ్యాలి గుర్తింపు (ఐడి) కార్డులు ఇవ్వలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే 10 సంవత్సరాలుగా తెలంగాణా ఉద్యమకారులను పటించుకున్న నాథులే లేరని గుర్తు చేశారు. ఈ ప్రభుత్వం ఉద్యమకరులకి ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నచుపల్లి రెడ్డి రాగుల రాజు తన్నీరు సత్యం రావు కొంండ్ర ప్రేమ్ కుమార్ రాజి రెడ్డి భరతపు లింగా రెడ్డి అరుముళ్ల ఉమెందర్ గాజుల శ్రీనివాస్ తదితరులు పాల్గొనడం జరిగింది

# డ్రైనేజీ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జనవరి 04 (తీన్మార్ న్యూస్): కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రిలో క్యాజువాలిటీలో నిర్మిస్తున్న డ్రైనేజీ పనులు త్వరితగతన పూర్తి చేయాలని ఆర్ అండ్ బి అధికారులను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదేశించారు. శనివారం కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రి లో పురోగతిలో ఉన్న పనులను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పరిశీలించారు. ఆసుపత్రిలో ఇప్పటికే ఐదు డయాలసిస్ యూనిట్లు ఉన్నవని, అదనంగా ఆసుపత్రికి కేటాయించిన ఐదు డయాలసిస్ యూనిట్లు ఏర్పాటు చేయడానికి వార్డును కలెక్టర్ పరిశీలించారు. ప్రస్తుతం ఉన్న డయాలసిస్ వార్డులో తగినంత ప్రదేశం లేనందు వలన క్యాజువాలిటీలో డయాలసిస్ వార్డును ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా క్యాజువాలిటీలో చేపడుతున్న డ్రైనేజీ నిర్మాణ పనులను త్వరితగతిని పూర్తి చేసి ఆ రూమ్ లో డయాలసిస్ యూనిట్లను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఆసుపత్రిలో ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అధికారులను మరియు సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సహాయం అందించాలని, సిబ్బంది ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంఓ డాక్టర్ రమేష్, ఆర్ఎంపీ అధికారులు మరియు ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా సంక్షేమ శాఖ అధికారి లూయి


## బ్రెయిలీ 216వ జయంతి వేడుకలు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జనవరి 04 (తీన్మార్ న్యూస్): మహిళ, శిశు, వికలాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో లూయి బ్రెయిలీ 216వ జయంతి వేడుకలను స్థానిక జిల్లా సంక్షేమ శాఖ అధికారి కార్యాలయం నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా సంక్షేమ అధికారి శ్రీమతి స్వర్ణలత లెనీనా పాల్గొన్నారు. ఈ సందర్భంగా లుయిస్ బ్రెయిలీని స్మరించుకుంటూ ఆయన అంధులకు అందించిన సేవను కొనియాడడం జరిగింది ముఖ్యంగా అంధుల కొరకు లిపిని కనుగొని ఆదర్శంగా నిలవడం జరిగిందని, ఆయన చేసిన సేవలకు లూయిస్ బ్రెయిలీ పుట్టినరోజును బ్రెయిలీ డే గా జరుపుకోవడం జరుగుతుందన్నారు. బాల్యంలో ప్రమాద వశాత్తు రెండు కళ్ళను కోల్పోయి తన 4వ ఏట పూర్తిగా గుడ్డి వాడయ్యాడు. మన భారతదేశం బ్రెయిలీ గౌరవార్థం 2 రూపాయల నాణాన్ని అతని బొమ్మతో విడుదల చేసింది . అంధులకు విద్యాదానం చేసిన మహనీయుడు బ్రెయిలీ చిరస్మరణీయుడు. అతడు తన 43 వ ఏట మరణించాడు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ లూయిస్ బ్రెయిలీని స్మరించుకుంటూ ఆయన గొప్పతనాన్ని తెలపడం జరిగింది ముఖ్యంగా బ్రెయిలీ అందించిన లిపి ద్వారా ఎంతో మంది అంధులు వివిధ రంగాలలో ప్రతిభ చూపించి ఆదర్శవంతులుగా తీర్చిదిద్దబడ్డారు మరియు స్థిర పడ్డారని కొనియాడారు. అనంతరం అంధులతో కలిసి కేకు కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్లైండ్ అసోసియేషన్స్ సభ్యులు నరేందర్, బాలకృష్ణ, రమణయ్య, కిరణ్, ఉపేంద్ర, బిందు, అంధులు , జిల్లా సంక్షేమ కార్యాలయ సిబ్బంది, సఖి స్టాఫ్, హబ్ స్టాఫ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# అంధుల మార్గనిర్ధేశకుడు లూయిస్ బ్రెయిలీ

**– జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారిణి ఎన్. వసంత**



జనగామ జిల్లా, జనవరి 04 (తీన్మార్ న్యూస్): కలెక్టరేట్ లోని మినీ మీటింగ్ హాల్ లో లూయిస్ బ్రెయిలీ 216 జన్మ దినోత్సవ వేడుకలను జిల్లా మహిళా శిశు సంక్షేమం, దివ్యంగుల సంక్షేమం, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం జిల్లా అధికారులు అంధుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. నూతన సంవత్సరం సందర్భంగా దివ్యంగులతో అధికారులు కేక్ ను కట్ చేయించి దివ్యంగుల అంధులకు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. అంధులకు సంబంధించి ప్రత్యేకంగా రూపొందించిన బ్రెయిలీ లిపి క్యాలండర్ ను ఆవిష్కరించారు. అనంతరం డిఆర్డీఓ మాట్లాడుతూ దివ్యంగుల అంధులకు ప్రత్యేక లిపిని కనిపెట్టి వారి జీవితాల్లో వెలుగులు నింపిన మార్గనిర్ధేశకుడు లూయిస్ బ్రెయిలీ అని అన్నారు. లూయిస్ బ్రెయిలీ ని ఆదర్శంగా తీసుకొని ప్రతిభావంతులుగా ఎదగాలని, విద్యలో రాణించి ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. దివ్యంగులు కోరిన విధంగా ఆసుపత్రులలో త్వరితగతిన వైద్యం అందేలా చర్యలు తీసుకుంటామని, శాఖ పరంగా సదరం ధ్రువీకరణ పత్రాలు జారీ వేగవంతం చేస్తామని, ఉపకరణాలు, వాహనాలు, ల్యాప్ టాప్ లు అందేలా చూస్తామని, రుణాల మంజూరుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళ శిశు సంక్షేమం, దివ్యంగుల సంక్షేమం, వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారిణి ఫ్లోరెన్స్, ఉప వైద్యాధికారి రవీందర్ గౌడ్, జిల్లా బాలిక విద్యా విభాగం అది గౌసియా బేగం, ఎన్.జి.ఓ. సాధిక్ అలీ, అంధదివ్యంగులు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు

### రాష్ట్ర బీసి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ రోడ్డు భద్రత ప్రమాణాలపై విస్తృత ప్రచారం కల్పించాలి

### జిల్లా హెడ్ క్వార్టర్ లో పిల్లలచే రొడ్డు భద్రతా ప్రమాణాల పై భారీ ర్యాలీ



హనుమకొండ జిల్లా, జనవరి 04 (తీన్మార్ న్యూస్): రోడ్డు భద్రత ప్రమాణాల అవగాహన పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి పొన్నం ప్రభాకర్. రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రత ప్రమాణాలపై అవగాహన కల్పించేలా రోడ్డు భద్రత వారోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ హైదరాబాద్ నుంచి రోడ్లు భవనాల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ తో కలిసి రోడ్డు భద్రత వారోత్సవాల నిర్వహణ పై జిల్లా కలెక్టర్లు, ఎస్పీ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, గతంలో కేంద్ర ప్రభుత్వం రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహించేదని, దీని ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని నేడు రొడ్డు భద్రతా మాసోత్సవం చేపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి శాఖను భాగస్వామ్యం చేస్తూ వినూత్నంగా ప్రజలకు చేరేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాల పై వేడుకలను ప్రతి గ్రామంలో జరగాలని అన్నారు. పిల్లల్లో రొడ్డు భద్రతా ప్రమాణాల పై అవగాహన కల్పించేందుకు ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. సంక్రాంతి సెలవుల తర్వాత విద్యార్థులచే ప్రతి జిల్లా , మండల హెడ్ క్వార్టర్ లో భారీ ర్యాలీ చేపట్టాలని అన్నారు. ఆర్ బీ, పంచాయతీ రాజ్ శాఖ లు తమ పరిధిలో రొడ్డు భద్రతా ప్రమాణాల కార్యక్రమాలు జరగాలని అన్నారు. రవాణా శాఖ, పోలీస్ శాఖ, విద్యాశాఖ, రొడ్డు భవనాలు, పంచాయతీ రాజ్ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ రోడ్డు భద్రత కార్యక్రమాలు విజయవంతం చేయాలని అన్నారు. భారీ తుఫాన్లు, వరదలు, రోగాల వల్ల పోయే ప్రాణాల కంటే ప్రమాదంలో అధికంగా ప్రాణాలు కోల్పోతున్నామని, రొడ్డు ప్రమాదాల నియంత్రణకు మనమంతా కలిసి పని చేయాలని అన్నారు. రొడ్డు భద్రతా ప్రమాణాలను పిల్లల సిలబస్ లో కూడా పెట్టెలా చూస్తామని అన్నారు. రోడ్డు భద్రత నియమాలను పాటించని వారి లైసెన్స్ రద్దు చేసి భవిష్యత్తులో జారీ చేసేందుకు వీలు లేకుండా సాఫ్ట్వేర్ రూపొందించేందుకు ప్రయత్నిస్తున్నామని, ప్రతి ఒక్కరు నిబంధనలు పాటించాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాల కార్యక్రమాలకు విస్తృత ప్రచారం ఉండాలని, స్థానిక మంత్రులు, ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాల అవగాహన కార్యక్రమాల్లో హెల్మెట్ వినియోగం వల్ల కలిగే లాభాలను విస్తృతంగా ప్రచారం చేయాలని, ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ వినియోగించేలా ప్రోత్సహిస్తూ కొంతమందికి హెల్మెట్ పంపిణీ చేయాలని, ఈ కార్యక్రమాలను సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. మహిళల ప్రయాణికుల సంఖ్య పెరిగిన మార్గాలలో బస్సులు పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి అన్నారు. రవాణా శాఖ అధికారులు దొడ్డ భద్రతా కార్యక్రమాలను ముందుండి నిర్వహించాలని, పాఠశాలలో రోడ్డు భద్రత ప్రమాణాలపై పోటీ పరీక్షలు నిర్వహించాలని అన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలలో పిల్లలకు మెస్ చార్జీలు పెంచామని, వారికి రుచికరమైన నాణ్యమైన ఆహారం అందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. పిల్లలకు అందించే ఆహర నాణ్యతను కలెక్టర్లు, ఉన్నతాధికారులు తనిఖీ చేయాలని, ఆహర సరఫరా చేసే కాంట్రాక్టర్లకు బిల్లులు త్వరగా చెల్లిస్తున్నామని, నాణ్యత అంశంలో ఎక్కడ రాజీ ఉండవద్దని అన్నారు.

రోడ్డు భవనాల శాఖ స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్ మాట్లాడుతూ జనవరి నెల మొత్తం రోడ్డు భద్రత ప్రమాణాల కార్యక్రమాలను నిర్వహించాలని అధికారులకు తెలిపారు. ప్రస్తుత సమాజంలో జరిగే రొడ్డు ప్రమాదాలలో 75 శాతం డ్రైవర్ తప్పుల వల్ల జరుగుతున్నాయని అన్నారు. రాష్ట్రంలోని వాహనాలు నడిపే ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రత ప్రమాణాలు, పాటించాల్సిన నియమ నిబంధనల పై అవగాహన కల్పించాలని అన్నారు. రోడ్ల పై ప్రమాదాలు జరిగినప్పుడు అంబులెన్స్ ఏ ఆసుపత్రికి తీసుకుని రావాలి ఒక ప్రణాళిక ఉండాలని, దిని పై అవగాహన కల్పించాలని అధికారులకు ఆయన సూచించారు. ప్రతి జిల్లా స్థాయిలో ఉన్న రోడ్ సేఫ్టీ కౌన్సిల్ సమావేశం నిర్వహించి, ఆక్సిడెంట్ ప్రోన్ ఏరియా గుర్తించాలని, అక్కడ అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రతి పాఠశాల పరిసరాలలో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు చిన్నతనం నుంచి ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన ఉండాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాలపై లోకల్ ఎఫ్.ఎం రేడియో, కేబుల్ చానల్స్ లో టెలికాస్ట్ అయ్యేలా చూడాలని అన్నారు. రోడ్లు భవనాల శాఖ, పంచాయతీ రోడ్లు, జాతీయ రహదారుల్లో అవసరమైన సైన్ బోర్డులు ఉండేలా జిల్లా రవాణా శాఖ అధికారి పర్యవేక్షించాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య మాట్లాడుతూ జిల్లాలో అన్ని పాఠశాలల ప్రిన్సిపాల్ బాధ్యులతో కూడిన వాట్సాప్ గ్రూపులు తయారు చేసి ప్రతిరోజు వారికి రహదారుల భద్రతపై ఒక సందేశాన్ని పంపిస్తామని దానిని వారు పాఠశాలలో ఉదయం జరిగే అసెంబ్లీలో పిల్లలకు వివరిస్తారని, ఈ నెలలోని ప్రతిరోజు రహదారి భద్రతపై పిల్లల కు అవగాహన కల్పిస్తామని తెలిపారు.

అలాగే పాఠశాల విద్యా కార్యక్రమంలో భాగంగా 9, 10 తరగతిలో సిలబస్లలో చేర్చితే మంచి ప్రభావం ఉంటుందని అన్నారు. ఈ రహదారి భద్రత మాసోత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ అప్పయ్య, జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, ఆర్ఎం ఆర్టిసి భాను ప్రసాద్, ఈఈ ఆర్ అండ్ బి సురేష్, ఈ ఈ నేషనల్ హైవే మనోహర్, ఆర్టిఓ వేణుగోపాల్, కాజీపేట, పరకాల ఏసీపి లు తిరుమల్, సతీష్, ఇతర ఉన్నత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం



### శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి

పరకాల, జనవరి 04 (తీన్మార్ న్యూస్): పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందించడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. శనివారం పరకాల పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ ఆసుపత్రి భవన నిర్మాణ పనులను ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పరిశీలించారు. అనంతరం నూతన ఆసుపత్రి పరిసర ప్రాంతాలను,రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదప్రజల కోసం అన్ని వసతులతో కూడిన వైద్యం ప్రతి నిరుపేదకు అందాలనేదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. గత ప్రభుత్వ పాలకులు శంకుస్థాపనలు, ప్రచారాలకే పరిమితమయ్యారని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు.


# రామప్ప ఆలయంలో విద్యార్థుల సందడి




వెంకటాపూర్, జనవరి 04 (తీన్మార్ న్యూస్): ప్రపంచ ప్రసిద్ధిగాంచిన, యునేస్కో గుర్తింపు పొందిన రామప్ప ఆలయానికి శనివారం భక్తుల సందడి నెలకొంది. నేడు వారాంతం కావడంతో భక్తులతో పాటు వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు సైతం భారీగా తరలివచ్చారు. హన్మకొండ జిల్లా హసన్పర్తిలోని ప్రభుత్వ పాఠశాలకు చెందిన 250 మంది విద్యార్థులు శనివారం ఆలయానికి వచ్చి, శ్రీ రామలింగేశ్వర స్వామి సన్నిధిలో సందడి చేశారు. రామప్ప ఆలయాన్ని సందర్శించి, స్వామికి పూజలు చేశారు.

# వచ్చిందే టైం చేసిందే డ్యూటీ..! అడిగేది ఎవరు

- సమయపాలన పాటించని అధికారులు..దర్శనమిస్తున్న ఖాళీ కుర్చీలు
- ప్రజా ప్రభుత్వం ప్రజా సమస్యల కోసం లేదా..? కాదా..?
- ఆడిందా ఆట పాడింది పాట గంటల తరబడి సెల్ ఫోన్ సంభాషణలు
- రియల్ స్టేట్ బిజినెస్ తదితర వ్యాపారం కోసమే అధిక టైం కేటాయింపు
- ప్రభుత్వ ఉద్యోగం అంటేనే టైం పాస్ సా.. ??
- ఇష్టారాజ్యంగా విధులకు హాజరవుతున్న ప్రభుత్వ ఉద్యోగులు
- లక్షల లో నిరుద్యోగులు ఉద్యోగుల కోసం ఎదురుచూపులు
- సమయపాలన పాటించని అధికారులపై సస్పెండ్ చేయాలి
- మేధావులు ప్రజాసంఘాలు మండలం ప్రజలు డిమాండ్



దేవరకద్ర ప్రతినిధి,జనవరి 4(తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా మదనాపురం మండలంలో వివిధ కార్యాలయంలో పనిచేసే ప్రభుత్వ అధికారులు సమయానికి విధులకు రావాల్సి ఉన్నప్పటికీ ఇష్టానుసారంగా హాజరవుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ కార్యాలయాలలో పనిచేస్తున్న అధికారులకు సమయానికి రావలసింది పోయి మాదే ఆఫీస్ మా ఇష్టం వచ్చిన సమయానికి మేము వెళ్తాం మమ్మల్ని ఎవరేం చేయలేరు అని ఉదయం 11 అవుతున్న ప్రభుత్వ కార్యాలయానికి ఉద్యోగులు రాని సంఘటన మండలంలో చోటు చేసుకుంది. ఉదయం 10.30, 11గంటలు అవుతున్న వివిధ కార్యాలయంలో ఖాళీ కుర్చీలు దర్శనమిస్తున్నాయి. మండలంలో ఉ





ండే అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో పని చేసే అధికారులు సమయ పాలన పాటించకపోవడం పట్ల వివిధ పనుల కోసం వచ్చే సామాన్య ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పలువురు ఆరోపిస్తు న్నారు. అధికారులు విధినిర్వహణలో తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఏమాత్రం సమయ పాలన పాటించడం లేదని ఉదయం వారికి యిష్టం వచ్చినప్పుడు రావడం. మధ్యాహ్నం మూడు గంటలకే విధులకు దుమ్మాకొట్టి ఇళ్లకు వెళ్లిపోతున్నారని అధికారులు అందు బాటులో లేకపోవడం వల్ల సామాన్య ప్రజలు యిబ్బంది పడుతున్నారని పలువురు బాహాటంగానే ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉదయం ఖాళీ కుర్చీలతో దర్శనం ఇవ్వడం కార్యాలయంలో ఏ ఒక్క అధికారి కూడా లేక పోవడం ఆశ్చర్యం. కార్యాలయాలకు తాళం వేసి ఉండడం పట్ల పలువురు మేధావులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీన్ని బట్టి చూస్తే విధుల నిర్వహణలో సిబ్బంది చిత్తశుద్ధి ఏమేరకు ఉందో అర్థం అవు తోంది. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపంతో సిబ్బంది ఇష్టారాజ్యం గా వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వినపడుతున్నాయి. ప్రభుత్వ కార్యాలయాలకు వివిధ పనుల నిమిత్తం వచ్చిన పలు గ్రామాల ప్రజలు రైతులు చేసేదేమీ లేక ఎప్పుడు వస్తారో అంటూ కండ్లులో వత్తులు వేసుకొని ఎదురు చూస్తూ కూర్చోక తప్పడం లేదని నిరాశతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఒకవైపు నూతనంగా ఏర్పడిన ప్రజా ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారం కోసమే నిత్యం పనిచేస్తామని సీఎం రేవంత్ రెడ్డి చెబుతుంటే ఇక్కడి అధికారులు మాత్రం అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారు. కార్యాలయాలకు వచ్చే ప్రజలు అధికారుల కోసం గంటల తరబడి పడిగా ఎదురు చూడవలసి పరిస్థితి ఏర్పడిందని మేధావులు ప్రజాసంఘాలు మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగులు ఎక్కువ టైము సెల్ ఫోన్లో మాట్లాడుతూ రియల్ ఎస్టేట్ వ్యాపారం తదితర వ్యాపారం బిజినెస్ పనులకే చాలా అధికంగా కేటాయి స్తున్నారని బహిరంగంగానే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి వివిధ శాఖల సిబ్బంది సమయపాలన పాటించేలా చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# ఈవీఎం గోదామును పరిశీలించిన జిల్లా కలెక్టర్




జనగామ జిల్లా, జనవరి 04 (తీన్మార్ న్యూస్): జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి ఈరోజు 04.01.2025, ఎన్నికల సంఘం మార్గదర్శ కాల ప్రకారం, జనగాం సమగ్ర జిల్లా కార్యాలయ సముదాయంలో ఉ న్న ప్రధాన ఈవీఎం గోదామును పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ భద్రతా నమోదు పుస్తకం, సీసీ కెమెరాల పని తీరు, మంటల నియంత్రణ పద్ధతులను పరిశీలించారు. భద్రతా ప్రమాణాలను కట్టు దిట్టంగా అమలు చేయాలని పోలీసు సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమం లో ఆర్డిఓ గోపిరాం,హుస్సేన్ తహసీల్దార్ జనగాం, సహాయ అధికారి కలెక్టర్ కార్యాలయం, అధికారి (సూపరింటెండెంట్) ఇతర ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా హామీ అమలు చేయాలి.

### - సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లి




దేవరకద్ర ప్రతినిధి,జనవరి 04(తీన్మార్ న్యూస్): కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసాను కొనసాగించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ డిమాండ్ చేశారు. శనివారం నాడు వనపర్తి జిల్లా కొత్తకోట మండల కేంద్రంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాన్ వెస్లి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భూ ధరణిని భూభారతిగా పేరు మార్పు చేసిందన్నారు. గవర్నర్ ఆమోదించిన తర్వాత గెజిట్ ప్రకటించాల్సి ఉందన్నారు.సాగుదారుల హక్కులు నమోదు చేస్తామని సీఎం ప్రకటించిన భూభారతి చట్టంలోని 23 సెక్షన్లో ఎక్కడ పేర్కొనలేదని ఆయన గుర్తు చేశారు. రాష్ట్రంలో 16 లక్ష మంది కౌలు సాగుదారులు, ఆరు లక్షల మంది పట్టాదారులు లేకుండా పంటలు సాగు చేస్తున్నారని వీరికి అక్కు కల్పిస్తే ప్రభుత్వ పథకాలు పంట రుణాలు పంట బీమా వర్తిస్తున్నాయని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గత వానకాలం యాసంగి పంటలకు ఎకరాకు 7500 ఇస్తామన్న వాగ్దానాన్ని పక్కనపెట్టి రైతులు మళ్లీ అప్లై చేసుకోవాలని చెప్పడం మరీ ఎగవేతకు దారి లాంటిదని విమర్శించారు. నల్ల చట్టాలను రద్దు చేయాలని 2022 లో జరిగిన రైతు ఉద్యమం సందర్భంగా కనీస గిట్టుబాటు ధర కల్పించేందుకు చట్టం చేస్తామని ఇచ్చిన హామీని కేంద్ర ప్రభుత్వం విస్మరించిందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం చేసిన వాగ్దానాలన్నీ అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈనెల 25 ,26 ,27, 28 తేదీల్లో సంగారెడ్డి జిల్లాలో సిపిఎం పార్టీ రాష్ట్ర మహాసభలు జరుగుతాయని, మహాసభలలో ప్రజా సమస్యలపైన చర్చిస్తామని వెల్లడించారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, సిపిఎం కార్యదర్శి వర్గ సభ్యులు జిఎస్ గోపి, బాల్ రెడ్డి, మండ్లరాజు, బొబ్బిలి నిక్సన్ ,వెంకటరాములు, ఎస్ రాజు, పరమేశ్వర చారి, మేకల ఆంజనేయులు, బాల్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన అదనపు కలెక్టర్



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, జనవరి 04 (తీన్మార్ న్యూస్): శనివారం రేగొండ మండలంలోని దమ్మన్నపేట ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని, అలాగే ట్యాబ్ ఎంట్రీలను సమయానికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశిం చారు. రైతులు ధాన్యాన్ని సజావుగా విక్రయించేందుకు అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించామని,కొనుగోలు ప్రక్రియలో ఎటువంటి సమస్య లు తలెత్తకుండా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఇప్పటివరకు కొనుగోలు చేసిన దాన్యం వివరాలను వెల్లడించారు. కొనుగోలు చేసిన మొత్తం ధాన్యం: 70,541 మెట్రిక్ టన్నులని, ధాన్యం విలువ 165.65 కోట్ల రూపాయలని రైతుల సంఖ్య: 13,963 వేలని ఆయన తెలిపారు. ఇప్పటివరకు చెల్లించిన బోనస్4.37 కోట్ల రూపాయ లని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్,సహకారఅధికారి వాలియానాయక్తదితరులు పాల్గొన్నారు.

# టెక్నికల్ అసిస్టెంట్ సస్పెన్షన్..

మల్హార్ రావు: మహముత్తరం మండలంలో ఉపాధిహామీ టెక్నికల్ అసిస్టెంట్గా విధులు నిర్వ ర్తిస్తున్న ఎల్.ప్రసాద్ సస్పెన్షన్కు గురయ్యారు. కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాల మేరకు జిల్లా గ్రామీణా భివృద్ధి అధికారి నరేశ్ సస్పెన్షన్ ఉత్తర్వులు జారీచేశారు. దౌతుపల్లికి చెందిన పలువురి వద్ద ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పేరిట టెక్నికల్ అసిస్టెంట్ ప్రసాద్ ఇటీవల రూ.500 చొప్పున సుమారు రూ.5వేలు అక్రమ వసూళ్లకు పాల్పడ్డారు. దీంతో బాధితులు గతనెల 31న మహాము త్తారం ఎంపీడీఓ శ్రీనివాస్ రావు కు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఎంపీడీఓఫిర్యాదు అంశాన్ని జిల్లా ఉన్నతాధికారులకు నివేదించారు. డీఆర్డీఓ, ప్రసాద్ సస్పె న్షన్ వేటు వేశారు. విధులకు సంబంధించిన డిపార్ట్మెంట్ సిమ్కార్డు ఎంపీడీఓకు అప్పగించడంతో పాటు విచారణ పూర్తయ్యేంత వరకు మండల కేంద్రాన్ని వదిలివెళ్లొద్దని టీఏ ప్రసాద్ను ఉన్నతాధికారులు ఉత్తర్వుల్లో ఆదేశించారు.

# సాగు చేసే వారికి రైతు భరోసా

హైదరాబాద్: రైతు భరోసా కోసం తెలంగాణ అన్నదాత ఆశగా ఎదురు చూస్తున్నారు. సంక్రాంతి కానుకగా ఈ పథకం అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. అయితే అసలైన రైతుకే ఆర్థిక భరోసా కల్పిస్తామని ప్రభుత్వం అంటుంటే?. రకరకాల కండీషన్లు పెట్టి.. రైతులకు పథకం డబ్బు అందకుండా చేస్తున్నారని బీఆర్ఎస్ ఆరోపిస్తోంది. అసలు రైతు భరోసా అమలుకు ప్రభుత్వం పెట్టిన నిబంధన ఏంటి..? బీఆర్ఎస్ ఆరోపిస్తున్నట్లు ఒక్క పంటకు మాత్రమే ఆర్థిక సాయం అందిస్తారా..? కేబినెట్‌లో ఎలాంటి నిర్ణయం తీసుకోబోతున్నారు..? అనేదీ హాట్ టాపిక్‌గా మారింది.రైతు భరోసాపై తెలంగాణ ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. సంక్రాంతికి రైతు భరోసా నిధులు విడుదల చేస్తామని ఇటీవల అసెంబ్లీ సమావేశాల్లో ప్రకటించిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం.. ఆ దిశగా స్పీడ్ పెంచుతోంది. సంక్రాంతికే రైతు భరోసా ఇవ్వాలని కేబినెట్ సబ్ కమిటీ కూడా తీర్మానం చేయడంతో విధివిధానాల రూపకల్పనపై దృష్టి పెట్టింది ప్రభుత్వం. ఇందులో భాగంగా రైతు భరోసా ఎవరికి ఇవ్వాలని, ఎవరికి ఇవ్వొద్దనే దానిపై కసరత్తు చేస్తున్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం బేషరతుగా రైతు బంధు చెల్లించింది. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం అలా కాకుండా కొన్ని నిబంధనలు పెట్టాలని నిర్ణయించినట్లు సమాచారం. అందులో ప్రధానంగా సాగు చేసే భూములకు మాత్రమే రైతు భరోసా చెల్లించాలని, దాంతో పాటు ఎకరాల విషయంలో కొంత కటాఫ్ పెట్టాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. 7 నుంచి 10 ఎకరాల లోపు భూములు ఉన్న వారికే రైతు భరోసా చెల్లించాలని ప్రాథమికంగా నిర్ణయించినట్లు తెలుస్తోంది. గూగుల్ డేటా, శాటిలైట్ ఆధారంగా సాగు విస్తీర్ణం లెక్కించేందుకు పలు కంపెనీల నుంచి డేటా సేకరిస్తోంది. అలాగే టాక్స్ పేయర్స్, ప్రభుత్వ ఉద్యోగులను రైతు భరోసా అనర్హులుగా ప్రకటించాలని సూచనప్రాయంగా నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఈ అంశాలపై జనవరి 4న క్యాబినెట్ భేటీలో చర్చించాలని నిర్ణయించారు.రైతు భరోసాకు కోతలు విధించేందుకు రేవంత్ సర్కార్ కుస్తీలు పడుతుందని మాజీ మంత్రి హరీష్ రావు ఫైర్ అయ్యారు. రుణమాఫీకి షరతులు పెట్టి లబ్ధిదారులను తగ్గించారని ఆరోపించారు. రైతు భరోసా పథకానికి రైతుల నుంచి సెల్ఫ్ డిక్లరేషన్ తీసుకుంటారని ఆక్షేపించారు. మొత్తంగా సాగు చేసే వారికే భరోసా అందాలి. అసలైన రైతుకే ఆర్థిక సాయం అందించే ఆలోచనలో రేవంత్ రెడ్డి సర్కార్ ఉంటే? రైతు భరోసా ఎగ్గొట్టేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోందని బీఆర్ఎస్ ఆరోపిస్తోంది. మరి ప్రభుత్వం ఫైనల్‌గా కేబినెట్ భేటీలో ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి..!

# ఉప్పల్.... ట్రాఫిక్ తిప్పల్...

హైదరాబాద్: ఉప్పల్ పట్టణంలో అర్ధాంతరంగా నిలిచిపోయిన ఎలివేటెడ్ కారిడార్ (ఫ్లైఓవ ర్ బ్రిడ్జి) నిర్మాణ పనులను తిరిగి ఎప్పుడు ప్రారంభిస్తారోనని ప్రజలు వేయి కళ్ళతో ఎదురుచూస్తున్నా రు. కారిడార్ నిర్మాణ పనులపై నిర్లక్ష్యం ఎవరిదో ఏమో కానీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిత్యం వాహనాదారులకు ట్రాఫిక్ తిప్పలు తప్పడం లేదని వాపోతున్నారు. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తు న్న ట్రాఫిక్ సమస్య నుంచి విముక్తి కల్పించేందుకు ప్రధాన రహదారి విస్తరణతో పాటు ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణ పనులకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ప్రత్యేక నిధులు కేటాయించింది. ఇట్టి నిర్మాణ పనులకు కేంద్ర మంత్రి నితిన్ గట్కరి రాష్ట్ర మంత్రులతో కలిసి భూమి పూజ చేసిన విషయం తెలిసిందే. ఉప్పల్ రింగ్ రోడ్డు నుంచి మేడిపల్లి లోని సి పిఆర్ఐ వరకు 6.5 కిలోమీటర్ల వరకు చేపట్టాల్సిన కారిడార్ నిర్మాణ పనుల ప్రారంభించారు. కొంతకాలం చకచకా పనులు ముందు కు సాగాయి. పిల్లర్స్ పూర్తి చేసి కొంత భాగం కొద్ది దూరం వరకు మాత్రమే స్లాబుల్ కూడా వేశారు. ఇంతలోనే ఏమైందో ఏమో కానీ మధ్యలోనే అర్ధాంతరంగా ఇట్టి పనులు నిలిచిపోయాయి. నిర్ణీత గడువు లో పూర్తి కావలసిన కారిడార్ నిర్మాణ పనులు ఏళ్లు గడుస్తున్నా ముం దుకు సాగడంలేదు. దీంతో ట్రాఫిక్ సమస్య మరిం త తీవ్రమైందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉప్పల్ రింగ్ రోడ్డు నుంచి నల్లచెరువు వరకు మధ్యలో తరచూ వాటర్ లేక డ్రైనేజీ పైప్లైన్ పనులు జరుగుతుండడం,పగులుతుండడం వల్ల ట్రాఫిక్ సుడిగుండములో వాహ నాదారులు ఇరుక్కొని తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. జాతీయ రహదారులు, జిహెచ్ఎంసి అధికారులు మౌనంగా ఉండడం తో ట్రాఫిక్ పోలీసులు ముందుగా స్పందిస్తున్నారు. విధుల్లో భాగంగా ట్రాఫిక్ క్లియర్ చేస్తున్నారు. ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించలేక పోతున్నా రని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిత్యం ఉదయం సాయంత్రం వేళల్లో, ఆదివారం సెలవు దినం రోజు న ట్రాఫిక్ సమస్యతో వాహనా దారులు పడుతున్న కష్టాలు వర్ణనాతీతం. ట్రాఫిక్ సమస్య నుంచి విముక్తి కల్పించేందుకు అర్ధాంతరంగా నిలిచిపోయిన ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణ పనులను నెల రోజుల్లోగా తిరిగి ప్రారంభించేందుకు కృషి చేస్తానని రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ క్రమములో సమస్యను స్వయంగా తెలుసుకోవడానికి ఉప్పల్‌లో పర్యటిం చారు. ఈ విషయంలో అసెంబ్లీలో కూడా చర్చ జరిగింది. అయినా ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం పనుల విషయములో జాప్యం జరుగు తోంది. అతిపెద్ద రైల్వే జంక్షన్ ప్రారంభోత్సవానికి సిద్ధమైంది. డిసెంబర్ 28వ తేదీన ప్రారంభించాల్సి ఉండగా మాజీ ప్రధాని మన్మో హన్ సింగ్ ఆకస్మిక మరణం పట్ల రైల్వే జంక్షన్ ప్రారంభోత్సవం వాయిదా పడింది. త్వరలో ప్రారంభోత్సవం కానున్న నేపథ్యంలో అప్రోచ్ రోడ్లు ఎంతో అవసరం. ఉప్పల్ ప్రధాన రహదారితో పాటు ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం త్వరగా పూర్తి చేయాల్సిన అవసరం ఉంది. వరంగల్ జాతీయ రహదారిలోని చెంగిచర్ల చౌరస్తా నుంచి ఇండియ న్ గ్యాస్ చౌరస్తా మీదుగా మల్లాపూ ర్ ఎలిఫెంట్ బ్రిడ్జి వరకు రహదారి విస్తరణతో పాటు మరమ్మత్తులు పూర్తి చేయాల్సిన అవసరం ఉందని ప లువురు అభిప్రాయపడుతున్నారు. రైల్వే జంక్షన్ ప్రారంభమైతే మరింత రద్దీ పెరిగే అవకాశం ఉందని, ప్రజా ప్రతినిధులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పై ఒత్తిడి తెచ్చి ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణ పనులను త్వరితగతిన ప్రారంభించేలా కృషి చేయాలని ప్రజలు కోరుతున్నారు. రహదారి విస్తరణ పనులతోపాటు మరమ్మత్తులను సైతం చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# పెట్టుబడుల కోసం చంద్రబాబు వర్సెస్ రేవంత్

హైదరాబాద్: రాష్ట్రాలకు పెట్టుబడులను ఆకర్షించడం ముఖ్యమంత్రుల విధి. ఈ విషయంలో తెలుగు రాష్ట్రాల సీఎంల మధ్య గట్టి ఫైట్ నడిచే అవకాశం ఉంది. ఇందుకు ప్రపంచ పెట్టుబడుల సదస్సు వేదిక కానుంది. రెండు తెలుగు రాష్ట్రాల మధ్య సహృద్భావ వాతావరణం కొనసాగుతోంది. పరస్పర రాజకీయ విరుద్ధ ప్రభుత్వాలు ఉన్నా సఖ్యత మాత్రం కొనసాగుతోంది. రాష్ట్ర విభజన తరువాత సానుకూల వాతావరణం ఏర్పడింది. గత ఐదేళ్ల కిందట ఏపీలో జగన్, తెలంగాణలో కెసిఆర్ ప్రభుత్వాలు నడిచాయి. వారి మధ్య స్నేహం రాజకీయాల వరకే పరిమితం అయ్యింది కానీ.. రాష్ట్రాల ప్రయోజనాలకు ఎంత మాత్రం ఉపయోగపడలేదన్న కామెంట్స్ ఉన్నాయి. అయితే తాజాగా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం, ఏపీలో టిడిపి నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం ఉన్నాయి. అయినా సరే రెండు రాష్ట్రాల మధ్య మంచి వాతావరణమే నడుస్తోంది. దానికి కారణం చంద్రబాబు, ఆయన ఒకప్పటి సన్నిహితుడు రేవంత్ రెడ్డితెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఓ రెండుసార్లు కలిశారు. కలిసి మాట్లాడుకున్నారు. ఇప్పుడు మరోసారి విదేశీ గడ్డపై కలవనున్నారు. ప్రపంచ పెట్టుబడుల సదస్సులో ఎదురెదురు పడనున్నారు. ఈనెల 20 నుంచి ఐదు రోజుల పాటు స్విట్జర్లాండ్ లోని దావోస్ నగరంలో ప్రపంచ స్థాయి పెట్టుబడుల సదస్సు జరగనుంది. ఈ సదస్సుకు ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు వెళ్ళనున్నారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఈనెల 15 నుంచి విదేశీ పర్యటనకు వెళ్తున్నారు. అక్కడ క్రీడా ప్రాంగణాలను పరిశీలించనున్నారు. ఆస్ట్రేలియాలోని క్వీన్స్ ల్యాండ్ యూనివర్సిటీ ని కూడా సందర్శించనున్నారు. అక్కడి నుంచి అటు దావోస్ సదస్సుకు రానున్నారు.ఏపీ సీఎం చంద్రబాబు సైతం తన మంత్రివర్గ సహచరులతో వెళ్ళనున్నారు. ఏపీకి పెద్ద ఎత్తున పెట్టుబడులు ఆకర్షించడమే లక్ష్యంగా చంద్రబాబు దావోస్ పర్యటన కొనసాగనుంది. దీంతో ఇద్దరి నేతల సామర్థ్యం తేలిపోనుంది. ఏపీకి ఎక్కువగా పెట్టుబడులు వస్తాయా? తెలంగాణ తనుకు పోతుందా? అన్నది ఇప్పుడు హాట్ టాపిక్ అవుతోంది. గత ఏడాది జనవరిలో జరిగిన పెట్టుబడుల సదస్సులో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. 40 వేల కోట్ల రూపాయల వరకు పెట్టుబడులు సాధించారు. అదే సమయంలో ఏపీ నుంచి ఎటువంటి ప్రభావం లేకుండా పోయింది. మొన్నటి ఎన్నికల్లో వైసిపి ఓటమికి అది కూడా కారణం. దీంతో చంద్రబాబు రేవంత్ కి మించి పెట్టుబడులు తెస్తారా? ఆ పరిస్థితి ఉందా? అన్నది హాట్ టాపిక్ అవుతోంది.

# నాలుగు జిల్లాల్లో భూములు బంగారం

రంగారెడ్డి: రీజనల్ రింగ్ రోడ్డుతో హైదరాబాద్ అభివృద్ధి వేరే లెవల్‌కు వెళ్తోందనే చర్చ జరుగుతోంది. ముఖ్యంగా నగరం చుట్టుపక్కల 4 జిల్లాల్లో అభివృద్ధి వేగంగా జరగనుంది.దేశానికి స్వాతంత్ర్యం రాకముందే హైదరాబాద్ సంస్థానం చాలా రిచ్. స్వాతంత్ర్యం వచ్చాక.. భాగ్యనగరంలో వేలాది ఎకరాల ప్రభుత్వ ఆస్తులు ఉండేవి. అప్పటికే దేశంలో ఎక్కడా లేనివిధంగా కట్టడాలు, నిర్మాణాలు హైదరాబాద్‌లో వెలిశాయి. ఆ తర్వాత కాలక్రమేనా పరిశ్రమల అభివృద్ధి, ఫార్మా రంగం అభివృద్ధి హైదరాబాద్‌కు ప్రపంచ స్థాయి గుర్తింపు తెచ్చింది. సైబర్ టవర్స్ నిర్మాణం, ఐటీ ఎగుమతులు హైదరాబాద్ అభివృద్ధి బంగారు బాటలు వేశాయి.ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వాలు హైదరాబాద్ అభివృద్ధికి ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకున్నాయి. తద్వారా నగర అభివృద్ధితో పాటు.. భూముల ధరలు విపరీతంగా పెరిగాయి. ముఖ్యంగా హైదరాబాద్ ఇన్నర్, ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణంతో.. నగర రూపురేఖలు మారిపోయాయి. గతంలో ఉన్న నగరం కంటే.. దాదాపు 10 నుంచి 15 కిలోమీటర్ల మేర అభివృద్ధి చెందింది.తాజాగా.. రీజనల్ రింగ్ రోడ్డుతో హైదరాబాద్ అభివృద్ధిని ఎవరూ ఆపలేని విధంగా తయారైంది. ముఖ్యంగా రియల్ రంగంలో దేశంలోని ప్రధాన నగరాలతో పోలిస్తే.. హైదరాబాద్ భూములకు ఎక్కువ డిమాండ్ పెరిగింది. ఇతర రాష్ట్రాల వారు కూడా హైదరాబాద్ పరిసరాల్లో భూములు కొనుగోలు చేయాలని ఆసక్తి చూపుతున్నారు. ముఖ్యంగా ఇటీవల రీజనల్ రింగ్ రోడ్డు నిర్మాణమయ్యే 4 నాలుగు జిల్లాల్లో భూములు కొనుగోలు చేయడానికి ముందుకొస్తున్నారు.రింగ్ రోడ్డు ఉత్తర భాగం పనులు మొత్తం ఐదు ప్యాకేజీల్లో చేపడుతున్నారు. సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల మీదుగా దీన్ని నిర్మించనున్నారు. ప్రధానంగా ఔటర్ రింగ్ రోడ్డు తోపాటు.. జాతీయ రహదారులు, ఇతర జిల్లా కేంద్రాలకు వెళ్లే మార్గాలను దృష్టిలో పెట్టుకుని ఇంటర్‌ఛేంజ్‌లను ఏర్పాటు చేయనున్నారు. మొత్తం 11 ఇంటర్‌ఛేంజ్‌లతో పాటు టోల్‌ప్లాజాలు, రెస్ట్‌రూంలు, సర్వీసు రోడ్లు, బస్‌బేలు, ట్రక్ బేలు నిర్మించనున్నారు. ప్రస్తుతం నాలుగు వరుసలుగా నిర్మిస్తున్నా.. భవిష్యత్తులో ఆరు, ఎనిమిది వరుసలుగా పెంచుకునే అవకాశం ఉంది.దీంతో ఇప్పుడైతే.. ఈ 4 జిల్లాల పరిధిలో భూముల ధరలు బంగారంతో పోటీ పడుతున్నాయి. ఉత్తరభాగంలో నిర్మించే నాలుగు వరుసల రహదారికి 11 జాతీయ, రాష్ట్ర రహదారులు అనుసంధానం కానున్నాయి. గ్రీన్‌ఫీల్డ్ రీజినల్ ఎక్స్‌ప్రెస్‌వేగా వ్యవహరించే ఈ రహదారికి అనుసంధానంగా ఉండే మార్గాల ద్వారా.. హైదరాబాద్ నగరంతో పాటు నగర శివారులోకి కూడా రాకుండానే నేరుగా ఇతర రాష్ట్రాలకు ప్రయాణం చేయవచ్చు. అందుకే ఈ జిల్లాల్లో పరిశ్రమల ఏర్పాటు, నివాస సముదాయాల కోసం భూముల కోసం ఎక్కుమంది అన్వేషిస్తున్నారు.

రిజనల్ రింగ్ రోడ్డు వినియోగంలోకి వస్తే.. వివిధ జిల్లా కేంద్రాలకు కూడా నేరుగా వెళ్లవచ్చు. అంతర్రాష్ట్ర వాహనాలకు దూరం తగ్గనుంది. ఫలితంగా హైదరాబాద్ ప్రాంత పరిధిలో వీటి తాకిడి తగ్గే అవకాశాలున్నాయి. కనెక్టివిటీ పెరగడంతో ఎకనామిక్ కారిడార్‌గా ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందనుంది. ఈ రహదారితో అనుసంధానమయ్యే జిల్లాల్లోనూ వ్యాపారరంగం మరింత వృద్ధి చెందనుంది. ఇంటర్‌ఛేంజ్‌ల వద్ద వివిధ ఆకృతుల్లో రోడ్లను నిర్మించనుండడంతో ఈ ప్రాంత రూపురేఖలు కూడా పూర్తిగా మారిపోనున్నాయి.

# మున్నేరు వరద నియంత్రణకు పకడ్బందీ చర్యలు....

**– జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**– మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం, భూ సేకరణపై సంబంధిత అధికారులతో సమీక్ష**



ఖమ్మం: మున్నేరు వరద నియంత్రణకు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అన్నారు. కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో ఖమ్మం మునిసిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం, భూసేకరణ అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. మున్నేరు నది కిరువైపుల రిటైనింగ్ వాల్ నిర్మాణానికి బఫర్ జోన్, ఎఫ్.టి.ఎల్., డిజైన్, గత రికార్డుల ప్రకారం అత్యధిక నీటి ప్రవాహం స్థాయి ఎంత, రిటైనింగ్ వాల్ ఎంత ప్రవాహానికి ఎంత ఎత్తులో నిర్మించాలి వంటి అంశాలను సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. బఫర్ జోన్ వద్ద ఎంత భూమి ఆక్రమణకు గురైంది, మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణానికి ఎంత సమయం పడుతుంది, ఎంత భూ సేకరణ చేయాలి, వచ్చే వానాకాలం నాటికి పూర్తి చేసే అవకాశాలు ఉన్నాయా, రాబోయే వరదల నియంత్రణ కు ఏ చర్యలు తీసుకోవాలి వంటి వివరాలను తెలుసుకున్న కలెక్టర్ మ్యాప్ ను పరిశీలించి పలు సూచనలు చేశారు. అత్యధికంగా వరద ప్రవాహం ఉన్న సమయంలో మున్నేరు నది వద్ద 3 లక్షల 50 వేల క్యూసెక్కుల నీటి ప్రవాహం వచ్చినా తట్టుకునేలా బఫర్ జోన్ నిర్దేశిస్తూ రిటైనింగ్ వాల్ డిజైన్ చేయడం జరిగిందని, రికార్డుల ప్రకారం మున్నేరు నది 36 మీటర్ల ఎత్తులో నీరు ప్రవహించిందని, దానిని పరిగణలోకి తీసుకుంటూ రిటైనింగ్ వాల్ నిర్మాణానికి ప్రణాళికలు చేసినట్లు కలెక్టర్ కు సంబంధిత అధికారులు తెలిపారు. మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణానికి సంబంధించి ఆమోదం పొందిన డిజైన్ ప్రకారం అవసరమైన భూసేకరణ జరగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు, ఇరిగేషన్ ఎస్ఇ వెంకటేశ్వర రావు, ఇఇ అనన్య, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి శ్రీనివాసులు, ఖమ్మం అర్బన్, రూరల్ తహసీల్దార్ లు రవికుమార్, రాంప్రసాద్ లు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల అభ్యున్నతికి చిత్తశుద్ధితో పని చేయాలి

**– జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



పెద్దపల్లి: ప్రభుత్వ పాఠశాలల్లో చదువు కునే విద్యార్థుల అభ్యున్నతికి చిత్తశుద్ధితో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కార్యక్రమాన్ని సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి , జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా మహిళా ఉపాధ్యాయుల దినోత్సవం గా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని, ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్రతి మండలం నుంచి ఒక మహిళా ఉపాధ్యాయులను ఎంపిక చేసి వారిని సత్కరించుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. బాలికల విద్య కోసం సావిత్రిబాయి పూలే చాలా కృషి చేశారని, దేశంలోనే మొట్టమొదటిసారిగా మహిళల విద్య కోసం ప్రత్యేకంగా పాఠశాలలు ప్రారంభించారని అన్నారు. సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో మనం ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే విద్యార్థుల అభ్యున్నతి కోసం కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థులలో విద్యా ప్రమాణాలు పెంచే దిశగా ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని అన్నారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలోని మహిళా ఉపాధ్యాయులను జిల్లా కలెక్టర్ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి. మాధవి, జిల్లా సమగ్ర శిక్ష సమన్వయకర్త పిఎం షేక్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు కూలీల సాయంపై తర్జన భర్జనలు

వరంగల్: భూమి లేని రైతు కూలీలకు ఏడాదికి 12వేల రూపాయల ఆర్థిక సాయం అందిస్తామని..ఎన్నికలప్పుడు హామీ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ. అధికారంలోకి వచ్చి ఏడాది అయిపోయింది. రేవంత్ ప్రభుత్వం రెండో ఏడాదిలోకి అడుగుపెట్టింది. దీంతో సంక్రాంతి కానుకగా రైతుభరోసా ఇంప్లిమెంట్ చేయాలని భావిస్తున్నారుఅదే సమయంలో భూమి లేని రైతు కూలీలకు ఆర్థిక సాయం అమలుపై రేవంత్ సర్కార్ కసరత్తు చేస్తోంది. ఒక్క ఎకరా కూడా వ్యవసాయ భూమి లేకుండా, కూలి పనులు చేసుకొని జీవిస్తున్న అత్యంత నిరుపేదలకు ఆర్థిక సాయం చేసే పథకాన్ని ఈ నెలలోనే ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. అయితే రాష్ట్రంలో భూమి లేని రైతు కూలీల్లో అర్హులను గుర్తించడం కష్టతరంగా మారిందని అధికారిక వర్గాలు చెబుతున్నాయి.ఇంటింటి సర్వే లెక్కల ప్రకారం తెలంగాణలో మొత్తం కోటి 16లక్షల కుటుంబాలు ఉన్నాయి. దీంట్లో పట్టాదారు పాసు పుస్తకాలున్న రైతులు 70 లక్షలని రెవెన్యూ రికార్డులు చెబుతున్నాయి. మిగిలిన 46 లక్షల కుటుంబాలకు భూమి లేదు. వీరిలో నిరుపేదలను గుర్తించేందుకు జాతీయ ఉపాధి హామీ కూలీ గుర్తింపు కార్డును ప్రాతిపదికగా తీసుకోవాలని ప్రభుత్వం యోచిస్తోంది.తెలంగాణలో మొత్తం 53 లక్షల మందికి ఉపాధి హామీ గుర్తింపు కార్డులున్నా, వారిలో 32 లక్షల మంది మాత్రమే రోజూ కూలీ పనులకు వెళ్తున్నట్లు కార్డులు చలామణిలో ఉన్నాయి. ఈ కార్డుదారుల్లో భూమి లేని వారు దాదాపు 21 లక్షల నుంచి 23 లక్షల వరకు ఉండొచ్చని ప్రభుత్వం ప్రాథమిక అంచనాకు వచ్చింది. కానీ వీరిని మాత్రమే 12వేల రూపాయల ఆర్థిక సాయానికి అర్హులుగా గుర్తిస్తే..మిగతా వారి నుంచి వ్యతిరేకత వస్తుందన్న ఆందోళన ప్రభుత్వ వర్గాల్లో కనిపిస్తోంది.రైతు కూలీలకు సాయంపై ఏ ప్రాతిపదికన లబ్ధిదారులకు ఆర్థిక సాయం అందజేయాలన్న దానిపై ప్రభుత్వం దగ్గర ఇంకా క్లారిటీ లేదని తెలుస్తోంది. కొంతమంది ఉపాధి హామీ కూలీలను మాత్రమే రైతు కూలీలని అర్హులుగా గుర్తించి, మిగతా వారిని తప్పిస్తే వారిలో వ్యతిరేకత వస్తుందని భావిస్తున్నారట ప్రభుత్వ పెద్దలు. దాని ప్రభావం వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలపై పడుతుందని అంచనా వేస్తున్నారట.ఒకవేళ ఏ షరతు లేకుండా ప్రస్తుతం ఉపాధి హామీ కూలీలుగా ఉన్న 46 లక్షల మందికి ఏడాదికి 12 వేల చొప్పున చెల్లిస్తే 5వేల 2వందల కోట్లు అవసరం అవుతాయి. అంటే మొదటి విడతలో 6వేల చొప్పున చెల్లించినా 2వేల 600 కోట్లు కావాలి. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో ఇంత పెద్ద మొత్తంలో నిధులను చెల్లించే పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం లేదంటున్నారు అధికారులు.అలా కాదని ఉపాధి హామీ పనులకు వెళ్తున్న 23 లక్షల మందికి 12వేల చొప్పున చెల్లిస్తే 2వేల 7వందల కోట్ల రూపాయలు కావాల్సి ఉంటుంది. అంటే మొదటి విడతలో 6వేలు చెల్లిస్తే 1350 కోట్లు అవసరం. కాబట్టి ఆర్థిక భారాన్ని దృష్టిలో పెట్టుకుని ఉపాధి హామీ పనులకు వెళ్తున్న వారికి మాత్రమే 12వేల సాయం చేయాలని తెలంగాణ ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది. మరోవైపు పంటలు పండించే రైతులతో పాటు, పది ఎకరాలలోపు భూములకు మాత్రమే పెట్టుబడి సాయం ఇవ్వాలనే యోచనలో ఉంది రేవంత్ సర్కార్.అయితే రైతు భరోసా, రైతు కూలీలకు సాయంపై కోత పెడితే పబ్లిక్ రెస్పాన్స్ ఎలా ఉంటుందోనని టెన్షన్ పడుతోంది ప్రభుత్వం. ఇప్పటికే రైతు రుణమాఫీ పూర్తిస్థాయిలో అమలు కాలేదని ప్రతిపక్షం విమర్శిస్తోంది. ఇది కోతల ప్రభుత్వమని ఇప్పటికే అపోజిషన్ అటాక్ చేస్తోంది. ఈ నేపథ్యంలో రైతు భరోసా, రైతు కూలీలకు సాయంపై కసరత్తు చేయడంలో బిజీగా ఉందట తెలంగాణ ప్రభుత్వం. చూడాలి మరి ప్రభుత్వం గైడ్‌లైన్స్ రిలీజ్ చేసిన తర్వాత పబ్లిక్ రెస్పాన్స్ ఎలా ఉంటుందో.

# ఉత్తమ ఫలితాల సాధనకు ప్రత్యేక కార్యాచరణ

**– 10వ తరగతి విద్యార్థులకు ప్రతిరోజు ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు**

**– జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



పెద్దపల్లి: రాబోయే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో మన జిల్లా విద్యార్థులు ఉత్తమమైన ఫలితాల సాధించేందుకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో పదో తరగతి విద్యార్థుల కోసం రూపొందించిన ప్రత్యేక కార్యాచరణను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆవిష్కరించా రు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ రాబోయే మార్చి నెలలో జరిగే పదవ తరగతి పరీక్షల కోసం ఇప్పటినుండి ప్రణాళిక ప్రకారం విద్యార్థుల స్థాయిని పెంచి వారి సామర్థ్యా ల ప్రకారం మంచి ఫలితాలు సాధించేలా చర్యలు తీసుకోవా లని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ప్రతిరోజు ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, పిల్లలకు స్నాక్స్ కూడా ఇవ్వడం జరుగుతుందని, విద్యార్థులకు ప్రతిరోజు నిర్దేశించిన కార్యచరణ ప్రకారం సబ్జెక్టుల్లోని పాఠ్యాంశాల వారీగా పరీక్షలు నిర్వహించాలని, ప్రతి పదవ తరగతి విద్యార్థి పాఠశాలకు వచ్చే విధంగా చూసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఉన్నత పాఠశాలలోనే హెడ్ మాస్టర్ ప్రతి సబ్జెక్టు ఉపాధ్యాయులు పిల్లలను దత్తత తీసుకొని పదవ తరగతి పరీక్షలకు ప్రిపేర్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి, జిల్లా సమగ్ర శిక్ష సమన్వయకర్త పిఎం షేక్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు గ్రామ స్థాయిలో ప్రభుత్వ ఫలాలు అందాలి

**- ప్రతి మండలంలో నమూనా ఇందిరమ్మ ఇంటి నిర్మాణం చేపట్టాలి**
**- విద్యుత్ సరఫరా సమస్యల పై సంపూర్ణ నివేదిక అందించాలి**
**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



పెద్దపల్లి ప్రతినిధి: ప్రజలకు గ్రామ స్థాయిలో ప్రభుత్వ ఫలాలు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో గ్రామ పంచాయ తీల పని తీరు పై జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వే, జాతీయ ఉపాధి హామీ పనులు, గ్రామాలలో పారిశుధ్య నిర్వహణ, డంపింగ్ యార్డ్, విద్యుత్ సరఫరా పనులు, గ్రామ పంచాయతీ ఎన్నికల సన్నద్ధత వంటి పలు అంశాల పై కలెక్టర్ సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ప్రతి మండలంలో ఉపాధి హామీ పనుల్లో లేబర్ టర్న్ ఔట్ పెంచాలని, ఉపాధి కార్మికులకు కూలీల చెల్లింపు సకాలంలో జరిగేలా చూడాలని, కూలీల చెల్లింపులు ఎటువంటి సమస్యలు రావద్దని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. గ్రామాలలో నూతనంగా నిర్మాణం అవుతున్న ఇండ్లలో స్వచ్ఛ భారత్ మిషన్ కింద వ్యక్తిగత మరుగుదొడ్లు మంజూరు చేయాలని కలెక్టర్ తెలిపారు. గ్రామాలలో పారిశుధ్య నిర్వహణ పై మండల పంచాయతీ అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. గ్రామాలలో చెత్త అధికంగా ఉంటున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయని, రోడ్ల పై ఎక్కడా చెత్త, ప్లాస్టిక్ ఉండకుండా పంచాయతీ కార్యదర్శులను బాధ్యులను చేయాలని, ప్రతి రోజు మల్టి పర్పస్ వర్కర్లతో రోడ్లు శుభ్రం చేయించాలని, పారిశుధ్య పనులను నిరంతరం తనిఖీ చేయాలని అన్నారు. ప్రతి రోజు గ్రామాలలో జరిగే పారిశుధ్య పనులు తనిఖీ చేస్తూ సిబ్బంది అటెండెన్స్ వేయాలని, సంక్రాంతి నాటికి పరిస్థితులు మారాలని అన్నారు. ఎంపిఓ లు అధికంగా గ్రామాలను తనిఖీ చేయాలని, సదరు తనిఖీ వివరాలతో నివేదిక అందించాలని అన్నారు. గ్రామాలలో ఉన్న సెగ్రిగేషన్ షెడ్ పని తీరు పరిశీలన కోసం ఒక బృందాన్ని ఏర్పాటు చేయాలని కలెక్టర్ జిల్లా పంచాయతీ అధికారికి తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో నర్సరీ లలో బ్యాగ్ ఫీలింగ్ ప్రక్రియ సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. ప్రతి గ్రామంలో ఉన్న విద్యుత్ , త్రాగు నీటి సమస్యల వివరాలను వచ్చే శనివారం నాటికి జిల్లా పంచాయతీ అధికారికి అందించాలని కలెక్టర్ ఎంపిడిఓ లకు సూచించారు. జాతీయ ఉపాధి హామీ క్రింద గ్రామాలలో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించి చెల్లింపులు సంక్రాంతి నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం కావాలని, ప్రతి గ్రామంలో సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు పోలింగ్ కు అవసరమైన పోలింగ్ కేంద్రాలు, అవసరమైన సిబ్బంది మొదలగు వివరాలను సరి చూసుకోవాలని అన్నారు.ప్రజా పాలన ద్వారా ఇందిరమ్మ ఇండ్ల కోసం వచ్చిన ప్రతి దరఖాస్తుదారుడి ఇంటికి వెళ్లి ప్రస్తుత స్థితి గతి తెలిసేలా ఫోటో యాప్ లో అప్లోడ్ చేయాలని, ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను సూచించారు. ప్రతి మండలంలో నమూనా ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం స్థలాన్ని గుర్తించి పనులు వెంటనే ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, జడ్పి సీఈఓ నరేందర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి, ఎంపీడీవో లు, ఎంపీ ఓలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మున్నేరు దరి దాటకుండా..

**- ఖమ్మం, పాలేరుకు వరదల నుంచి విముక్తి**
**- కొనసాగుతున్న ఆర్సీసీ వాల్స్ నిర్మాణం**
**- పాత డిజైన్ ప్రకారమే మొదలైన పనులు**
**- నదికి ఇరువైపులా 17 కి.మీ గోడ**
**- 40 ఫీట్ల ఎత్తుతో కాంక్రీట్ వాల్స్**

ఖమ్మం: మున్నేరు ముంపు నుంచి ఖమ్మం, పాలేరు నియోజకవర్గాలను కాపాడేందుకు నదికి ఇరువైపులా ఆర్సీసీ వాల్స్ నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. గత రెండేండ్లుగా మున్నేరు ఉప్పొంగుతుండటంతో రెండు నియోజకవర్గాల్లో తీరని నష్టం జరుగుతుంది. 2023 జులైలో వచ్చిన వరదల కంటే గతేడాది సెప్టెంబర్ 1వ తేదీన సంభవించిన వరదలు తీవ్ర నష్టం చేశాయి. ఈ నేపథ్యంలో 1969 నుంచి 2024 సెప్టెంబర్లో వచ్చిన వరదలను దృష్టిలో ఉంచుకుని వాల్స్ నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. మున్నేరు ముంపునకు అవకాశం లేకుండా సరైన మార్గంలో ప్రవాహాన్ని నడిపించేందుకు అనుగుణమైన డిజైన్పై అధికారులు కసరత్తు చేశారు. గతేడాది వరదలకు మున్నేరు సామర్థ్యానికి మించి 3.12 లక్షల క్యూసెక్కుల నీరు రావడంతో ఖమ్మం నగరంతో పాటు ఖమ్మం రూరల్ మండలంలో పలు ఇండ్లు, నిర్మాణాలు, ఆస్తులు నీటమునిగాయి. జిల్లాకు చెందిన ఇరువురు మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న ఖమ్మం, పాలేరు నియోజకవర్గాల్లోనే ఎక్కువ నష్టం చోటుచేసుకుంది. కాబట్టి ఇద్దరు మంత్రులు ప్రతిష్టాత్మకంగా తీసుకొని గోడ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. అయితే డిజైన్ విషయంలో చోటుచేసుకున్న సందిగ్ధత కారణంగా ఆర్సీసీ వాల్స్ నిర్మాణ పనుల్లో కొంత ఆలస్యం చోటుచేసుకుంది. నెలకు రెండుసార్లు మున్నేరు గోడల నిర్మాణంపై సమీక్ష చేస్తామని రెవెన్యూ, విపత్తు నిర్వహణల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. దీనిలో భాగంగా శుక్రవారం ఖమ్మం కలెక్టరేట్లో సమీక్ష చేయనున్నారు.



**పాత డిజైన్ ప్రకారమే మొదలైన పనులు..**

పాత డిజైన్ ప్రకారమే పనులు మొదలయ్యాయి. గతేడాది సెప్టెంబర్ 1వ తేదీన మున్నేరు వరదలు 30 అడుగుల ఎత్తుకు పైగా వచ్చాయి. దాన్ని దృష్టిలో ఉంచుకొని గోడలను 40 ఫీట్ల ఎత్తుతో నిర్మించాలని నిర్ణయించారు. ఈ మేరకు నదికి ఇరువైపులా 8.500 కి.మీ మేర వాల్స్ నిర్మించనున్నారు. ఏటి మధ్య నుంచి గోడ నుంచి గోడకు 150 మీటర్లు ఉండేలా గతంలో డిజైన్ చేశారు. అయితే మొన్నటి వరదలను దృష్టిలో ఉంచుకొని దాన్ని 230 మీటర్లకు పైగా విస్తరించాలని భావించారు. కానీ అధిక మొత్తంలో ఇండ్లను కోల్పోతుండటంతో డిజైన్లో కొద్దిపాటి మార్పులు చేశారు.

ఏట్లో భారీగా రాళ్లూబోళ్లు ఉన్నాయి. వాటిని పూర్తిగా తొలగించి, రివర్ బెడ్ మొత్తాన్ని శుభ్రం చేసి ప్రవాహానికి అడ్డు తొలగించనున్నారు. ఏటిపై నిర్మించిన చెక్డ్యాంలను సైతం తొలగించనున్నారు. నదిపై ఉన్న బ్రిడ్జీలకు సైతం ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉండేలా డిజైన్ రూపొందించారు. గోడల పొడవునా ఫ్లడ్ డ్రెయినేజీ, దాని పక్కన రోడ్డు వచ్చేలా డిజైన్ చేశారు. ఇప్పటికీ దాదాపు నెలరోజులుగా పనులు కొనసాగుతున్నాయి. పోలేపల్లి రెవెన్యూలో ఇప్పటికే 400 మీటర్ల వాల్ ఫౌండేషన్ పూర్తయింది. మిగిలిన చోట కూడా గోడ నిర్మాణానికి కావాల్సిన పునాదులు తీస్తున్నారు.

# సమగ్ర శిక్షా ఉద్యోగుల మహా ర్యాలీ

**- తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా వేషధారణలతో ప్రదర్శన**
**- కొనసాగుతున్న సమ్మె**




హనుమకొండ చౌరస్తా: సమగ్ర శిక్షా కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా హనుమకొండ జిల్లా కేంద్రంలోని ఏకశిలా పార్క్ ధర్నా చౌక్ వద్ద 28 రోజులుగా సమగ్ర శిక్ష ఉద్యోగులు దీక్షలు చేస్తుండగా.. కలెక్టరేట్ వద్దనున్న అమరవీరుల స్థూపానికి పూలమాలలు వేసి ఉద్యోగులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ఉద్యోగులు తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా పోతురాజు, శివుడు, రాణి రుద్రమదేవి, గణపతి, భరతమాత, సమ్మక్క, సారలమ్మ తదితర వేషధారణలు ధరించి పాల్గొన్నారు. అక్కడ నుంచి సాగిన ఈ ర్యాలీ.. డీఈవో కార్యాలయం వద్దకు రాగానే దాని ముందున్న ప్రజాకవి కాళోజీ విగ్రహానికి, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు టీపీసీసీ అధ్యక్షుని హోదాలో రేవంత్‌రెడ్డి హనుమకొండలో సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగాల క్రమబద్ధీకరణకు హామీ ఇచ్చారని, దాన్ని నిలబెట్టుకొని ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. తమ సమస్యలు పరిష్కరించేవరకూ సమ్మె విరమించేది లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ, వరంగల్ జిల్లాల అధ్యక్షులు ఎండీ షఫీ, డి.శ్రీధర్ ఆధ్వర్యంలో రెండు జిల్లాల ఉద్యోగులు 927 మందికి పైగా పాల్గొన్నారు.

# అధికారం పోయిన తరువాత బీఆర్ఎస్ కు బీసీలు గుర్తుకొచ్చారు

**టీపీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్**

హైదరాబాద్: పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ బీసీలను వంచించడమే కాకుండా, వారికి న్యాయంగా అందాల్సిన నిధులను ఏ ఒక్క సంవత్సరంలో కూడా ఖర్చు చేయకుండా వారిని నిట్టనిలువునా ముంచిందని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు. అయన మీడియాతో మాట్లాడుతూ ఎమ్మెల్సీ కవిత పై మండిపడ్డారు. మహేష్ కుమార్ మాట్లాడుతూ ఇప్పుడు అధికారం పోయిన తర్వాత బీసీలపై కపట ప్రేమ చూపుతూ కల్వకుంట్ల కుటుంబం వారిపై మొసలికన్నీరు కారుస్తోంది. బీసీలకు మేలు జరగాలంటే కాంగ్రెస్ పార్టీ మాత్రమే చేయగలదు. అధికారం పోయిన తర్వాత బీఆర్ఎస్ కు బీసీలు గుర్తుకొచ్చారు. స్థానిక ఎన్నికల్లో బీసీలకు అన్యాయం చేసి వారి గొంతు కోసింది బీఆర్ఎస్. లిక్కర్ స్కాంలో మరకంటించుకున్న ఎమ్మెల్సీ కవిత దాన్ని పోగొట్టుకోవడంతో పాటు బీఆర్ఎస్ పార్టీలో ఆమెకు ప్రాధాన్యత తగ్గడంతో ఎటూ పాలుపోని ఆమె రాజకీయంగా తన ఉనికిని కాపాడుకోవడం కోసం ఇప్పుడు బీసీల పేరిట కపట నాటకం మొదలుపెట్టారు. అందులో భాగంగానే ఇందిరాపార్క్ వద్ద చేపట్టనున్న ధర్నా కార్యక్రమం. విజ్ఞులైన బీసీలు ఈ కుట్రలను గమనించి బీఆర్ఎస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలని కాంగ్రెస్ పార్టీ తరఫున కోరుతున్నామని అన్నారుద. కాంగ్రెస్ బీసీలకు పెద్దపీట వేస్తుందనడానికి నిదర్శనం నన్ను తెలంగాణ అధ్యక్షులుగా నియమించడమే. అంతేకాక రాష్ట్ర క్యాబినెట్లో బీసీలకు అధిక ప్రాధాన్యతిచ్చిన ఘనత కూడా కాంగ్రెస్ ప్రభుత్వానిదే.. మీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులుగా బీసీ నేతను ఏర్పాటు చేయడం సాధ్యపడుతుందా..? గత మీ ప్రభుత్వ హయాంలో మంత్రులుగా బీసీలకు ఎంత ప్రాధాన్యతిచ్చారో బహిరంగ రహస్యమే. మీ పాలనలో బీసీలను అడుగడుగున అణగదొక్కిన మీరు ఇప్పుడు బీసీ జపం చేయడం దెయ్యాలు వేదాలు వల్లించినట్టుగా ఉందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ సంక్షేమం కోసం అనేక చర్యలు తీసుకుంటున్న నేపథ్యంలో, వారికి మరింత ప్రయోజనకరంగా ఉండేలా సలహాలు, సూచనలు ఇవ్వాల్సింది పోయి ధర్నా చేపట్టడం దురదృష్టకరం. బీసీల అభివృద్ధి కోసం పదేళ్ల బీఆర్ఎస్ హయాంలో చేపట్టిన చర్యలు, ప్రస్తుతం ఏడాది కాంగ్రెస్ ప్రజా పాలనలో చేపట్టిన చర్యలపై బహిరంగ చర్చకు సిద్ధమా అని నేను కవితను బీఆర్ ఎస్ నేతలను సవాలు చేస్తున్నానని అన్నారు.

# ఫార్ములా రేసులో కొత్త మలుపులు

హైదరాబాద్: అవినీతే లేనప్పుడు కేసు ఏంటి. ఏసీబీ ఎఫ్ఐఆర్ తప్పు. కేసులో అస్సలు పస లేదు. అదో లొట్టపీసు కేసు అంటూ ఫార్ములా ఈ ? రేస్ వ్యవహారంపై కేటీఆర్ ఏవేవో మాట్లాడారు. కానీ, తెర వెనుక కథంతా నడిపిస్తున్నారు. ఏసీబీ కేసు నుంచి తప్పించుకునేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తూనే, ఈడీ కేసు విషయంలోనూ తప్పించుకునే ప్రయత్నాలు చేస్తున్నట్టుగా కనిపిస్తోంది. ఈడీ నోటీసుల ప్రకారం, కేసులో ఏ3గా ఉన్న బీఎల్ఎన్ రెడ్డి విచారణకు హాజరు కావాలి. కానీ, రాలేదు. తనకు గడువు కావాలని లేఖ రాశారు. అదే బాటలో ఐఏఎస్ అరవింద్ కుమార్ కూడా ఈడీకి లేఖ పంపారు. వీరి లేఖలపై స్పందించిన అధికారులు 8న బీఎల్ఎన్ రెడ్డి, 9న అరవింద్ హాజరవ్వాల్సిందేనని నోటీసులు ఇచ్చారు. అయితే, విచారణకు డుమ్మా వెనుక కేటీఆర్ చక్రం తిప్పినట్టుగా తెలుస్తోంది.ఫార్ములా ఈ ? రేస్ వ్యవహారంలో రూల్స్‌కు విరుద్ధంగా ప్రజాధనం ట్రాన్స్ఫర్ అయింది. అదికూడా పన్నురూపంలో ఎక్కువ మొత్తంలో ఖర్చుచేసి మరీ ఇచ్చారు. దీని వెనుక కర్త, కర్మ, క్రియ అన్నీ కేటీఆర్. ఈ విషయాన్ని ఆయనే స్వయంగా మీడియా సమక్షంలో పలుమార్లు ఒప్పుకున్నారు. కానీ, ఏసీబీ కేసుపై హైకోర్టును ఆశ్రయించి, తనకేం తెలియదని అంతా అధికారులేనంటూ తప్పించుకునే ప్రయత్నం చేశారు. ఇదే సమయంలో ఈడీ కూడా దూకుడుగా వ్యవహరించడంతో ఏం చేయాలో పాలుపోని పరిస్థితి ఏర్పడింది. ఈనెల 7న విచారణకు రావాలని ఈడీ అధికారులు కేటీఆర్‌కు నోటీసులు పంపారు. వెళ్లాలా వద్దా? అనే అయోమయంలో ఉన్న కేటీఆర్, లాయర్లతో చర్చలు జరుపుతున్నారు.కేసులో ఏ1గా ఉన్న కేటీఆర్ కంటే ముందే ఏ2, ఏ3 అయిన అరవింద్ కుమార్, బీఎల్ఎన్ రెడ్డిని విచారించాలని ఈడీ అధికారులు నిర్ణయించారు. కానీ, అనూహ్యంగా వారిద్దరూ తమకు సమయం కావాలని కోరారు. అదికూడా కేటీఆర్‌ను విచారించే తేదీకి తర్వాతే వస్తామని చెప్పారు. దీంతో తనకంటే ముందే వారిద్దరు విచారణకు వెళ్తే ఉచ్చు బిగుసుకుంటుందనే కేటీఆర్ వారిని వెళ్లనివ్వలేదన్న చర్చ జరుగుతోంది. తాను హాజరయ్యాకే వారిద్దరూ ఈడీ ముందుకు వెళ్లేలా చేస్తే, కేసు నుంచి తప్పించుకునే ఛాన్స్ ఉంటుందనేది కేటీఆర్ ప్లాన్‌గా అనుకుంటున్నారు.ఎందుకంటే, తన కంటే ముందే ఏ2, ఏ3 వెళ్తే వారి స్టేట్మెంట్ రికార్డ్ చేస్తారు. దాని ప్రకారం ప్రశ్నలు ఉంటాయి. లేదంటే వ్యూహాత్మకంగా గుచ్చిగుచ్చి అడుగుతారు. అప్పుడు ఏం చెప్పినా ఉచ్చు బిగుసుకునే అవకాశం ఉంటుంది. అందుకే, బీఎల్ఎన్ రెడ్డిని, అరవింద్‌ను కేటీఆర్ ఇప్పుడు విచారణకు వెళ్లకుండా ఆపారని అంతా అనుకుంటున్నారు. అయితే, కేటీఆర్ నిర్ణయంతో బీఎల్ఎన్ రెడ్డి, అరవింద్ కుమార్ అసంతృప్తిలో ఉన్నట్టుగా కూడా చర్చ జరుగుతోంది.ఈడీ షెడ్యూల్ ప్రకారం ఇప్పుడు విచారణ జరగడం లేదు. కావాలని ఆలస్యం చేశారు. అదికూడా కేటీఆర్ విచారణ తర్వాతే వెళ్లేలా ప్లాన్ చేసుకున్నారు. దీనివల్ల కొత్త చిక్కులు వచ్చే ఛాన్స్ ఉందనే మాట వినిపిస్తోంది. ఈడీ అధికారులు నిఘా పెంచి విచారణ సమయంలో మరిన్ని చిక్కు ప్రశ్నలు వేసే అవకాశం ఉందంటున్నారు. బీఎల్ఎన్ రెడ్డి, అరవింద్ కుమార్‌కు ఇది తలనొప్పి వ్యవహారమేనని అంచనా వేస్తున్నారు. మరోవైపు, లొట్టపీసు కేసు అంటూనే తెర వెనుక చేస్తున్న డ్రామాలు చూస్తుంటే, కేటీఆర్ భయం భయంగా ఉన్నట్టుగా అర్థం అవుతోందని కాంగ్రెస్ నేతలు అంటున్నారు.

# గంగుల కోట బద్దలు కొట్టాల్సిందే...

కరీంనగర్: కరీంనగర్ ప్రాంతంలో రాజకీయ చైతన్యం ఎక్కువ. ఇక్కడ ప్రతిసారి రాజకీయాలు హాట్‌హాట్‌గా ఉంటాయి. ప్రస్తుతం ఎలాంటి ఎన్నికలు లేకున్నా అక్కడ రాజకీయాలు హాట్‌హాట్‌గా మారిపోయాయి. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో పాగా వేసేందుకు మంత్రి పొన్నం, మాజీ మంత్రి గంగుల తమ వ్యూహాలకు పదును పెడుతున్నారు. ముఖ్యంగా ఈ ఇద్దరు నేతలు కరీంనగర్ ఎన్నికల్లో గతంలో ముఖాముఖి తలపడ్డారు. ఇప్పుడు కరీంనగర్ సిటీ కాంగ్రెస్‌కి మంత్రి పొన్నం ప్రభాకర్ పెద్దదిక్కుగా ఉంటే.. బీఆర్ఎస్‌లో ఎమ్మెల్యే గంగుల కమలాకర్ చక్రం తిప్పుతున్నారు. 2023 ఎన్నికలలో కొన్ని సమీకరణాల కారణంగా కరీంనగర్ నుంచి కాకుండా హుస్నాబాద్ నుంచి పోటీ చేసి విజయం సాధించారు పొన్నం. దానిపై గంగుల కమలాకర్ తనకి భయపడే పొన్నం వేరే ప్రాంతంలో పోటీ చేశారని పలు సందర్భాల్లో విమర్శలు గుప్పించారు. అంతేకాకుండా ఇటీవల అసెంబ్లీ లో కూడా పొన్నం ప్రభాకర్ పై పరోక్షంగా విమర్శలు చేసారు. మంత్రి పొన్నం ప్రభాకర్ కూడ అసెంబ్లీ లో ధీటుగా కౌంటర్ ఇచ్చారు. ఈ విమర్శలు, ప్రతి విమర్శలు అసెంబ్లీకి పరిమితం కాకుండా కరీంనగర్ చుట్టూ కూడా తిరుగుతున్నాయి. రానున్న మున్సిపాల్ కార్పొరేషన్ ఎన్నికలు వీరిద్దరికి కీలకంగా మారాయి.కరీంనగర్‌లో బీఆర్ఎస్ కంచుకోటను బద్దలు కొడతానని గతంలోనే పొన్నం ప్రభాకర్ సవాల్ విసిరారు. గత రెండు ఎన్నికలలో కరీంనగర్ కార్పొరేషన్‌లో బీఆర్ఎస్ హవానే కొనసాగింది. ఆ రెండు ఎన్నికలలో కాంగ్రెస్ గట్టి పోటీ కూడా ఇవ్వలేక పోయింది. కరీంనగర్‌ను వరుసగా నాలుగోసారి ఎమ్మెల్యేగా గెలిచిన గంగుల కమలాకర్ కార్పొరేషన్‌లో కూడా తన పట్టు నిలుపుకుంటూనే వచ్చారు. ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలో ఉండడం, పొన్నం మంత్రిగా వ్యవహరిస్తుండడంతో పట్టు సాధించేందుకు ఇదే సరియైన సమయం అని కాంగ్రెస్ భావిస్తుంది. పలువురు బీఆర్ఎస్ కార్పోరేటర్లు కూడా ఇప్పటికే కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు.మరోవైపు కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్లో మూడవ సారి కూడా గులాబీ జెండా ఎగుర వేసేందుకు గంగుల కమలాకర్ వ్యూహాలకు పదును పెడుతూ కార్పొరేటర్లు చేజారి పోకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. గతంలో చేసిన స్మార్ట్ సిటి పనులు ఇతర కార్యక్రమాలు తమని గట్టెక్కిస్తాయని గంగుల ధీమాగా కనిపిస్తున్నారు. ఎన్నికలకి ఇంకా సమయం ఉన్నప్పటికి ఇద్దరు నేతలూ ఏ చిన్న అవకాశాన్ని వదిలిపెట్టకుండా జాగ్రత్తలు పడుతున్నారు. పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్‌కి ప్రాతినిధ్యం వహిస్తున్నప్పటికి కరీంనగర్‌పై ప్రత్యేక దృష్టి పెడుతున్నారు. కరీంనగర్‌లో ఏ చిన్నపాటి కార్యక్రమం జరిగినా పాల్గొంటున్నారు.గతంలో బీఆర్ఎస్ హయంలో జరిగిన అభివృద్ధి పనుల్లో అవినీతి జరిగిందని ఆరోపణలు గుప్పిస్తున్నారు.స్మార్ట్ సిటీ పనులలో కూడా అక్రమాలు జరిగాయని ఇప్పటికే విచారణకి ఆదేశించారు.మొత్తానికి ఈ ఇద్దరూ నేతలు కూడా ఏ అవకాశంవచ్చిన పరస్పర విమర్శలతో రాజకీయాన్ని వేడెక్కిస్తున్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలను ఇప్పటినుంచే సవాల్‌గా తీసుకుని పార్టీ బలోపేతంపై స్పెషల్ ఫోకస్‌పెడుతుండటంతో పార్టీల శ్రేణుల్లో కొత్త ఉత్సాహం కనిపిస్తుంది.

# సీఐఎస్ఎఫ్ జవాన్ల కవాతు

సికింద్రాబాద్.. హకీంపేటలోని జాతీయ పారిశ్రామిక భద్రత విపత్తు నిర్వహణ సంస్థ లో సిఐఎస్ఎఫ్ కానిస్టేబుళ్ళ పాసింగ్ అవుట్ పరేడ్ విన్యాసాలు ఆకట్టుకున్నాయి. నిసా సంస్థలో సిఐఎస్ఎఫ్ కానిస్టేబుల్‌గా శిక్షణ పూర్తి చేసుకున్న 1300 మంది కానిస్టేబుళ్లు కవాతు నిర్వహించారు. సిఐఎస్ఎఫ్ డిజి రాజ్విందర్ సింగ్ సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించారు. 31వ బ్యాచ్ కు చెందిన కానిస్టేబుల్లు అత్యాధునిక ఆయుధాలు, గ్లాక్ పిస్టల్ లాంటి ఆయుధాలు వినియోగంలో పూర్తిస్థాయిలో తర్ఫీదు పొందారు. ఈ సందర్భంగా వారు చేసిన విన్యాసాలు చూపరులను విశేషంగా అలరించాయి. అగ్నిమాపక శాఖలో పని చేయనున్న కానిస్టేబుళ్లు 27 వారాలపాటు పలు రకాల అంశాలకు శిక్షణ పొందారు. కానిస్టేబుల్ల మాక్ డ్రిల్ విన్యాసాలు అలరించాయి. పాసింగ్ ఔట్ పరేడ్ లో శిక్షణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన కానిస్టేబుళ్లకు పురస్కారాలు అందచేశారు. ఈ సందర్భంగా సిఐఎస్ఎఫ్ డిజి రాజ్విందర్ సింగ్ మాట్లాడుతూ పాసింగ్ ఔట్ పరేడ్ చేసి ఉద్యోగాల్లో చేరనున్న కానిస్టేబుళ్లకు శుభాకాంక్షలు తెలిపారు. అగ్నిమాపక విభాగంలో సేవలందించే విషయంలో ప్రాణాలకు ఎదురొడ్డి పోరాడాలని నూతన క్యాడేట్లలో స్ఫూర్తిని నింపారు. అగ్నిమాపక విభాగాన్ని పటిష్టపరిచామని దేశంలో విపత్తు నిర్వహణలో కీలక భూమిక పోషించాలని పిలుపునిచ్చారు. నైపుణ్యం శిక్షణ శారీరక దారుఢ్యాన్ని కాపాడుకుంటూ నీతి నిజాయితీ, దేశభక్తి భావంతో పనిచేయాలని సూచించారు. ప్రతిమాపక విభాగంలో సైతం అధునాతన విజ్ఞానాన్ని తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు.

కానిస్టేబుల్ కు అత్యద్భుతమైన శిక్షణ అందించిన నిసా కు అభినందనలు తెలిపారు.

# నేరెళ్ల ఇసుక మాఫియా బాధితులకు పరిహారం ఇచ్చారా?

**- పోలీసులపై చర్యలు తీసుకున్నారా?: వివరణ కోరిన హైకోర్టు**

హైదరాబాద్: సిరిసిల్ల జిల్లా నేరెళ్ల, రామచంద్రాపురాలలో ఎనిమిది మంది దళితులపై ఇసుక మాఫియా దాడి ఘటనపై దర్యాప్తు నివేదిక ఇవ్వాలని ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశించింది. దాడి, చిత్రహింసలకు సంబంధించి నమోదైన కేసు దర్యాప్తు పురోగతిని తెలియజేయాలంది. చీర్లవంచ, కొదురుపాక ప్రాంతాల నుంచి ఇసుక లారీలు, టిప్పర్లు తిరగడంతో ప్రమాదాలపై 2017 జులైలో నిరసన వ్యక్తం చేసిన సంఘటనలో ఎనిమిది మంది దళితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు చిత్రహింసలకు గురి చేశారంటూ ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, రిటైర్డు న్యాయమూర్తి జస్టిస్ బి.చంద్రకుమార్ పిల్ వేశారు. వీటిని చీఫ్ జస్టిస్ ఆలోక్ అరాధే, జస్టిస్ జె.శ్రీనివాసరావులతో కూడిన డివిజన్ బెంచ్ గురువారం విచారించింది. బాధ్యులైన పోలీసులపై కేసు నమోదు చేశారో లేదో చెప్పాలనీ, బాధితులకు పరిహారం ఇచ్చారో లేదో చెప్పాలనీ,



అసలు కేసు దర్యాప్తు ఏదశలో ఉందో చెప్పాలని పోలీసులను, ప్రభుత్వాన్ని ఆదేశించింది. తొలుత ప్రభుత్వ ప్లీడర్ వాయిదా వేయాలని కోరడంతో హైకోర్టు ఆగ్రహాన్ని వ్యక్తం చేసింది. దీంతో అదనపు అడ్వొకేట్ జనరల్ వచ్చి పోలీసులపై కేసు పెట్టామని చెప్పి వాయిదా అడిగారు. దీంతో విచారణను ఈ నెల 20కి వాయిదా పడింది.

# జస్ప్రీత్ బుమ్రాకు ఏమైందంటే..?



ఆస్ట్రేలియాతో జరుగుతున్న ఐదో టెస్ట్‌లో గాయపడ్డ టీమిండియా తాత్కలిక కెప్టెన్ జస్ప్రీత్ బుమ్రా బ్యాటింగ్ చేసేందుకు సిద్దంగా ఉన్నట్లు తెలుస్తోంది.

సిడ్నీ వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్ రెండో రోజు ఆట మధ్యలో బుమ్రా మైదానం వీడిన విషయం తెలిసిందే. లంచ్ బ్రేక్ అనంతరం ఒకే ఒక ఓవర్ వేసిన బుమ్రా.. ఆకస్మాత్తుగా మైదానం వీడాడు. అతన్ని టీమ్ ఫిజియోలు స్కానింగ్ కోసం ఆసుపత్రికి తీసుకెళ్లారు. ఇందుకు సంబంధించిన వీడియోలు నెట్టింట వైరల్‌గా మారాయి.

అయితే బుమ్రా గాయంపై ఎలాంటి క్లారిటీ లేదు. అతనికి ఏం గాయమైంది..ఎందుకు మైదానం వీడాడనే విషయంపై ఎవరూ స్పష్టత ఇవ్వలేదు. మ్యాచ్ అనంతరం మీడియాతో మాట్లాడిన ప్రసిధ్ కృష్ణను బుమ్రా గాయంపై ప్రశ్నించగా.. అతను అసలు విషయాన్ని తెలియజేశాడు. బుమ్రా వెన్ను నొప్పితో బాధపడుతున్నాడని, స్కానింగ్ కోసం ఆసుపత్రికి తీసుకెళ్లారని తెలిపాడు. ప్రస్తుతం బుమ్రాను మెడికల్ టీమ్ పర్యవేక్షిస్తుందని, స్కానింగ్ రిపోర్ట్స్ వచ్చిన తర్వాతే మరింత క్లారిటీ వస్తుందని చెప్పాడు.

అయితే రెండో ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్ చేసేందుకు బుమ్రా సిద్దంగా ఉన్నాడని టీమ్ వర్గాలు పేర్కొన్నాయి. బౌలింగ్ చేసే విషయంపై రేపే స్పష్టత రానుందని, ఆదివారం అతని ఆరోగ్య పరిస్థితిని బట్టి బౌలింగ్ చేసే విషయంపై తుది నిర్ణయం తీసుకుంటారని సమాచారం. స్కానింగ్ రిపోర్ట్స్ శనివారం సాయంత్రంలోపు వచ్చే అవకాశం ఉంది. స్కానింగ్‌లో ఎలాంటి ఇబ్బంది లేకుంటే భారత జట్టుకు ఊరట. ఒకవేళ అతనికి తీవ్ర గాయమైతే మాత్రం టీమిండియాకు పెద్ద దెబ్బే.

సిరీస్ విజేతను నిర్ణయించే ఈ మ్యాచ్‌లో బుమ్రా బౌలింగ్ చేయకపోతే.. టీమిండియా తీవ్ర నష్టం జరగనుంది. ఈ సిరీస్ మొత్తం టీమిండియాను తన బౌలింగ్‌తోనే బుమ్రా నడిపించాడు. ఇతర బౌలర్ల నుంచి సహకారం లేకున్నా ఒంటి చేత్తో వికెట్లు తీసాడు. 9 ఇన్నింగ్స్‌ల్లో 32 వికెట్లు పడగొట్టాడు. బుమ్రా గైర్హాజరీలో టీమిండియాను నడిపించే బాధ్యతను విరాట్ కోహ్లీకి అప్పగించారు. పేలవ ఫామ్‌తో ఇబ్బంది పడుతున్న రెగ్యులర్ కెప్టెన్ రోహిత్ శర్మ ఈ మ్యాచ్‌కు దూరంగా ఉన్న విషయం తెలిసిందే. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 185 పరుగులు చేయగా.. ఆసీస్ 181 పరుగులకు ఆలౌటైంది. 4 పరుగుల స్వల్ప ఆధిక్యంతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన భారత్ రెండో రోజు ఆట ముగిసే సమయానికి 6 వికెట్లకు 141 పరుగులు చేసింది. క్రీజులో వాషింగ్టన్ సుందర్‌తో పాటు రవీంద్ర జడేజా ఉన్నాడు.

# చరిత్ర సృష్టించిన జస్ప్రీత్ బుమ్రా..
## 47 ఏళ్ల రికార్డ్ బద్దలు!



టీమిండియా స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా చరిత్ర సృష్టించాడు. ఆస్ట్రేలియాతో ఐదు టెస్ట్‌ల సిరీస్‌లో అత్యధిక వికెట్లు తీసిన తొలి భారత బౌలర్‌గా నిలిచాడు.

ఈ క్రమంలో 47 ఏళ్ల రికార్డ్‌ను బుమ్రా అధిగమించాడు. ఆస్ట్రేలియాతో జరుగుతున్న ఐదు టెస్ట్‌ల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో 32 వికెట్లు తీయడం ద్వారా బుమ్రా ఈ ఫీట్ సాధించాడు.

సిడ్నీ వేదికగా ఆస్ట్రేలియాతో జరుగుతున్న ఆఖరి టెస్ట్‌లో తొలి ఇన్నింగ్స్‌లో రెండు వికెట్లు తీయడం ద్వారా బుమ్రా ఈ ఘనతను అందుకున్నాడు. రెండో రోజు ఆట ఆరంభంలో మార్నస్ లబుషేన్ వికెట్ తీసి తన ఖాతాలో 32 వికెట్లు వేసుకున్నాడు. 1977-78లో ఆస్ట్రేలియాతో ఐదు టెస్ట్‌ల సిరీస్‌లో భారత మాజీ బౌలర్ బిషన్ సింగ్ బేడీ 31 వికెట్లు తీసాడు. ఇప్పటి వరకు ఇదే రికార్డ్‌గా ఉండగా.. తాజాగా బుమ్రా 32 వికెట్లు తీసి అధిగమించాడు. తొలి రోజు ఆటలో ఉస్మాన్ ఖవాజాను ఔట్ చేసిన బుమ్రా.. రెండో రోజు లబుషేన్‌ను ఔట్ చేశాడు.

అనంతరం గాయంతో మైదానాన్ని వీడాడు. లేకుంటే బుమ్రా మరిన్ని వికెట్లు తీసేవాడు. 9/1 ఓవర్‌నైట్ స్కోర్‌తో రెండో రోజు ఆటను కొనసాగించిన ఆసీస్ తొలి ఇన్నింగ్స్‌లో 181 పరుగులకు ఆలౌటైంది. బ్యూ వెబ్‌స్టర్(105 బంతుల్లో 5 ఫోర్లతో 57) హాఫ్ సెంచరీతో రాణించగా.. స్టీవ్ స్మిత్(57 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌తో 33) కీలక ఇన్నింగ్స్ ఆడాడు.

భారత బౌలర్లలో మహమ్మద్ సిరాజ్(3/51), ప్రసిధ్ కృష్ణ(3/42)లతో పాటు జస్ప్రీత్ బుమ్రా(2/33), నితీష్ కుమార్ రెడ్డి(2/32) రెండేసి వికెట్లు పడగొట్టారు. గాయంతో బుమ్రా మధ్యలోనే వెనుదిరిగినా.. సిరాజ్, ప్రసిధ్ అద్భుత ప్రదర్శన కనబర్చారు. భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 185 పరుగులు చేసిన విషయం తెలిసిందే.

4 పరుగుల స్వల్ప ఆధిక్యంతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన భారత్.. 129 పరుగులకే 6 వికెట్లు కోల్పోయింది. రిషభ్ పంత్(33 బంతుల్లో 6 ఫోర్లు, 4 సిక్స్‌లతో 61) విధ్వంసకర హాఫ్ సెంచరీతో భారత్ ఆ పరుగులు చేయగలిగింది. క్రీజులో జడేజా(2 బ్యాటింగ్)తో పాటు వాషింగ్టన్ సుందర్(4 బ్యాటింగ్) ఉన్నాడు.

ఈ మ్యాచ్‌లో భారత్ విజయం సాధించాలంటే.. ఆసీస్ ముందు 250 ప్లస్ టార్గెట్ పెట్టాలి. భారత్ మరో 120 పరుగులు చేయాల్సి ఉంది. జడేజా, సుందర్ కీలక ఇన్నింగ్స్ ఆడితేనే ఇది సాధ్యమవుతోంది.

# ఇదెక్కడి రనౌట్? మీ పాకిస్థానోళ్లకే సాధ్యం రా అయ్యా..!




క్రికెట్ చరిత్రలోనే కనీ వినీ ఎరుగని రనౌట్ చోటు చేసుకుంది. దురదృష్టవశాత్తు బ్యాటర్ క్రీజులో ఉండే రనౌటయ్యాడు. ఈ విచిత్రకరమైన రనౌట్ పాకిస్థాన్ దేశవాళీ క్రికెట్‌లో చోటు చేసుకుంది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ కాగా.. నెటిజన్లు షాక్ అవుతున్నారు. 'ఇదెక్కడి రనౌట్? మీ పాకిస్థానోళ్లకే సాధ్యం రా అయ్యా..!'అంటూ కామెంట్ చేస్తున్నారు.

అసలేం జరిగిందంటే..?

పాకిస్థాన్ దేశవాళీ ఫస్ట్ క్లాస్ క్రికెట్ టోర్నీ క్వైడ్ ఈ ఆజామ్ ట్రోఫీ( %ఉబ్బుఉఒ-వ-ూఓఖుఎ ఎతీశీజూష్ట్రవ%)లో భాగంగా పెషవార్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో సియల్‌కోట్ బ్యాటర్ మొహమ్మద్ వాలీద్ దురదృష్టకర రీతిలో రనౌటయ్యాడు. కరాచీలోని నేషనల్ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో పెష్‌వార్ బౌలర్ మహమ్మద్ అమీర్ ఖాన్ వేసిన బంతిని మొహమ్మద్ వాలీద్ డిఫెండ్ చేశాడు.

ఈ బంతిని అందుకున్న బౌలర్ అమీర్ ఖాన్.. వికెట్ల వైపు బలంగా విసిరాడు. బంతి తాకుతుందో ఏమో అని బ్యాటర్ మొహమ్మద్ వాలీద్ తన కుడి కాలును పేకి లేపుతు జంప్ చేశాడు. దాంతో బంతి వికెట్లను తాకింది. వెంటనే పెష్‌వార్ ఆటగాళ్లు గట్టిగా అప్పీల్ చేయగా.. ఫీల్డ్ అంపైర్ థర్డ్ అంపైర్ సమీక్ష కోరాడు. పలుకోణాల్లో రిప్లేలను పరిశీలించగా.. బంతి స్టంప్స్‌ను తాకే సమయంలో మొహమ్మద్ వాలీద్ గాల్లో ఉన్నాడు.

గాయాన్ని తప్పించుకునేందుకు అతను జంప్ చేయగా.. అది అతనికి చేటు చేసింది. అయితే ఈ డిసిమిస్సల్‌పై భిన్నాభిప్రాయలు వ్యక్తం చేస్తున్నారు. బ్యాటర్ క్రీజులో ఉండగానే బంతిని విసరాల్సిన అవసరం ఏం ఉంది? అని ఇది బౌలర్ తప్పిదమని నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు. అంతర్జాతీయ క్రికెట్‌లో ఇలాంటి ఘటనలు జరగకపోవడంతో సరైన రూల్స్ లేవని కామెంట్ చేస్తున్నారు. ఇంగ్లీష్ క్రికెట్‌లో అయితే బౌలర్ లెవల్-1 తప్పిదం చేశాడని చర్యలు తీసుకునేవారని ఓ నెటిజన్ ఎక్స్ వేదికగా పేర్కొన్నాడు.

# తగ్గేదేలే.. సహచరుల గురించి రోహిత్ మాటల్లో..బుమ్రా-కోన్ స్టాస్ గొడవపై..!



బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా భారత్-ఆస్ట్రేలియా ఆటగాళ్ల మధ్య ఇప్పటికే స్లెడ్జింగ్ కొనసాగుతోంది. ఆసీస్ ఒక మాటంటే మేం పది మాటలు అంటాం అన్నట్లుగా భారత్ కూడా దూకుడుగా వ్యవహరిస్తోంది. అసలే ఆస్ట్రేలియా గత చరిత్ర తెలిసిన టీమిండియా సీనియర్లు అయితే అస్సలు వెనక్కి తగ్గడం లేదు. ఈ నేపథ్యంలో సిడ్నీలో జరుగుతున్న ఐదో టెస్టులోనూ ఆసక్తికర సన్నివేశాలు కనిపిస్తున్నాయి. ఇదే క్రమంలో నిన్న తొలిరోజు ఆట ముగిసే సమయంలో బుమ్రా-కోన్ స్టాస్ మధ్య గొడవ చోటు చేసుకుంది.

భారత బౌలర్, కెప్టెన్ కూడా అయిన జస్ ప్రీత్ బుమ్రా చివరి ఓవర్ వేస్తున్నాడు. దీంతో అతన్ని రెచ్చగొట్టేలా ఆసీస్ ఓపెనర్ శామ్ కోన్ స్టాస్ సంజ్ఞలు చేశాడు. అయితే బుమ్రా వెంటనే రెచ్చిపోలేదు. క్రీజులో ఉన్న మరో బ్యాట్స్ మెన్ ఉస్మాన్ ఖవాజాను తన పదునైన బంతితో వెనక్కి పంపిన బుమ్రా.. వెంటనే వెనక్కి తిరిగి బౌలర్ ఎండ్ లో ఉన్న కోన్ స్టాస్ మీదకు వెళ్లేందుకు ప్రయత్నించాడు. చివరికి ఏమనుకున్నాడో వెనక్కి తగ్గాడు. దీంతో బుమ్రా-కోన్ స్టాస్ హావభావాలు చర్చనీయాంశమయ్యాయి.

దీనిపై తాజాగా టీమిండియా రెగ్యులర్ కెప్టెన్, సిడ్నీ టెస్టులో ఆడని రోహిత్ శర్మ స్పందించాడు. అనవసరంగా వెటకారాలు చేయడం టీమిండియా ఆటగాళ్లకు అలవాటులేదని వ్యాఖ్యానించాడు. తమ ఆటగాళ్లు ఎప్పుడూ సైలెంట్ గా ఉంటూ తమ ఆట తాము ఆడుకుంటారని, కానీ ప్రత్యర్థులు పదే పదే రెచ్చగొడుతుంటే మాత్రం అలా ఊరుకోరన్నాడు. భారత క్రికెటర్ల వ్యవహారశైలి క్లాస్ గా ఉంటుందని, మైదానంలో వారి ఫోకస్ ఎప్పుడూ ఆటమీదే ఉంటుందన్నారు. తమ కుర్రవాళ్లు ప్రశాంతంగా ఉన్నంతసేపూ అలా ఉంటారు. వారిని కెలుకుతుంటే మాత్రం ప్రశాంతంగా ఉండరని రోహిత్ శర్మ తేల్చిచెప్పేశాడు. అయితే అనవసరమైన వెటకారాలు మాత్రం వారికి సరిపోవన్నారు. అలాగే బుమ్రా క్లాస్ ఆటగాడని రోహిత్ ప్రశంసలు కురిపించాడు. తన ఆటతీరుతో బుమ్రా బౌలింగ్ లో ప్రమాణాలు నెలకొల్పాడని, అతన్ని 2013 నుంచి చూస్తున్నానని రోహిత్ తెలిపాడు. అతని గ్రాఫ్ ఎప్పటికప్పుడూ పెరుగుతూ వస్తోందన్నాడు.

# పాక్‌ను శతక్కొట్టిన బవుమా, ర్యాన్ రికెల్టన్!



సొంతగడ్డపై పాకిస్థాన్‌తో జరుగుతున్న రెండు టెస్ట్‌ల సిరీస్‌లో సౌతాఫ్రికా ఆధిపత్యం కొనసాగుతోంది. ఇప్పటికే తొలి టెస్ట్ గెలిచి 1-0తో సిరీస్ ఆధిక్యంలో నిలిచిన సౌతాఫ్రికా..

రెండో టెస్ట్‌లోనూ భారీ స్కోర్ చేసింది. శనివారం కేప్‌టౌన్ వేదికగా ప్రారంభమైన ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ చేసిన సౌతాఫ్రికా తొలి రోజు ఆట ముగిసే సమయానికి 80 ఓవర్లలో 4 వికెట్లకు 316 పరుగుల భారీ స్కోర్ చేసింది.

ఓపెనర్ ర్యాన్ రికెల్టన్(232 బంతుల్లో 21 ఫోర్లు, సిక్స్‌తో 176 బ్యాటింగ్) అజేయ శతకంతో చెలరేగగా.. కెప్టెన్ టెంబా బవుమా(179 బంతుల్లో 9 ఫోర్లు, 2 సిక్స్‌లతో 106) సెంచరీతో రాణించాడు. క్రీజులో ర్యాన్ రికెల్టన్‌తో పాటు డేవిడ్ బెడింగ్‌హమ్(4 బ్యాటింగ్) ఉన్నాడు. పాకిస్థాన్ బౌలర్లలో సల్మాన్ అఘా రెండు వికెట్లు తీయగా.. మహమ్మద్ అబ్బాస్, ఖుర్రామ్ షెహ్‌జాద్ తలో వికెట్ తీసారు. టెంబా బవుమా-ర్యాన్ రికెల్టన్ నాలుగో వికెట్‌కు 235 పరుగుల భారీ భాగస్వామ్యాన్ని అందించారు.

తొలి టెస్ట్ విజయంతో డబ్ల్యూటీసీ 2025 ఫైనల్ బెర్త్‌ను దక్కించుకున్న సౌతాఫ్రికా.. అదే జోరులో మరో విజయంపై కన్నేసింది. ఓపెనర్ ఎయిడెన్ మార్క్‌రమ్(17), వియాన్ మల్డర్(5), ట్రిస్టన్ స్టబ్స్(0) విఫలమైనా.. టెంబా బవుమా, ర్యాన్ సూపర్ బ్యాటింగ్‌తో భారీ స్కోర్ నమోదు చేసింది. హెూరాహెూరీగా సాగిన తొలి టెస్ట్‌లో సౌతాఫ్రికా 2 వికెట్ల తేడాతో విజయం సాధించింది. తొలి టెస్ట్ ఆడిన నసీమ్ షా.. రెండో టెస్ట్‌కు దూరమయ్యాడు.

# నన్నెవ్వడూ తప్పించలేదు.. రిటైర్మెంట్ ఆలోచనే లేదు: రోహిత్ శర్మ




ఆస్ట్రేలియాతో ఐదో టెస్ట్‌కు దూరంగా ఉండటంపై టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ స్పందించాడు. తనను ఎవరూ తుది జట్టు నుంచి తప్పించలేదని, తానే స్వయంగా తప్పుకున్నానని స్పష్టం చేశాడు. రిటైర్మెంట్ ఆలోచనే లేదన్నాడు. ల్యాప్ టాప్ ఉన్న బయటి వ్యక్తులు, కామెంటేటర్లు తన రిటైర్మెంట్‌ను నిర్ణయించలేరన్నాడు.

ఐదు టెస్ట్‌ల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా సిడ్నీ వేదికగా శుక్రవారం ప్రారంభమైన ఐదో టెస్ట్ నుంచి రోహిత్ శర్మ తప్పుకున్న విషయం తెలిసిందే. ఈ మ్యాచ్‌కు కెప్టెన్‌గా ఉన్న రోహిత్ శర్మ తప్పుకోవడంతో అతని కెరీర్ ముగిసిందని, రిటైర్మెంట్ ప్రకటించేందుకు సిద్ధమయ్యాడనే వార్తలు వచ్చాయి. రెండో రోజు ఆటలో భాగంగా రోహిత్ శర్మ.. అధికారిక బ్రాడ్‌కాస్టర్‌తో మాట్లాడాడు. ఈ సందర్భంగా తన రిటైర్మెంట్ గురించి జరుగుతున్న ప్రచారాన్ని ఖండించాడు.

రిటైర్మెంట్ ఆలోచనే లేదు.. 'ఈ మ్యాచ్‌కు దూరమైనంత మాత్రానా రిటైర్మెంట్ ప్రకటిస్తానని కాదు. సుదీర్ఘ ఫార్మాట్‌కు దూరంగా ఉండాలనుకోవడం లేదు. కానీ బ్యాట్‌తో పరుగులు చేయలేకపోతున్నాను. అందుకే ఈ మ్యాచ్‌కు దూరంగా ఉండాలని నిర్ణయం తీసుకున్నాను. నేను పరుగులు చేయడానికి మరో 2 నెలలా? లేదా 5 నెలలా? సమయం పడుతుందా? అని గ్యారెంటీ ఇవ్వలేను.

నేను ఇప్పటికే చాలా క్రికెట్ చూశాను. ప్రతి నిమిషం, ప్రతి సెకను, రోజువారీ జీవితంలో మార్పు ఉంటుంది. పరిస్థితులు ఎప్పుడూ ఒకేలా ఉండవని నేను నమ్ముతాను. కానీ అదే సమయంలో నేను కూడా వాస్తవికంగా ఉండాలి. కామెంటరీ బాక్స్‌లో కూర్చున్న వ్యక్తులు లేదా ల్యాప్‌టాప్‌లో కథనాలు రాసేవారు నా జీవితం ఎలా సాగుతుందో నిర్ణయించలేరు.

నాకు బుర్ర ఉంది..

నేను సుదీర్ఘకాలంగా క్రికెట్ ఆడుతున్నాను. నేను ఎప్పుడూ ఆడుతాను, ఎప్పుడు కెప్టెన్‌గా ఉంటాను, ఎప్పుడు తప్పుకుంటాను అనే విషయాన్ని ఎవరూ నిర్ణయించలేరు. నాకు కాస్త తెలివి ఉంది. పరిణితి కలిగిన వ్యక్తిని. ఇద్దరు పిల్లల తండ్రిని. నాకు బుర్ర ఉంది. నా జీవితంలో ఏం కావాలో నాకు తెలుసు.'అని రోహిత్ విమర్శకులపై అసహనం వ్యక్తం చేశాడు. ఇక సిడ్నీ టెస్ట్ నుంచి విశ్రాంతి ఇచ్చారా? తప్పించారా? మీరే తప్పుకున్నారా? అని హెూస్ట్ ప్రశ్నించగా.. ఈ మూడు కాదని రోహిత్ బదులిచ్చాడు. తనని ఎవరూ తప్పించలేదని, తానే తప్పుకున్నానని తెలిపాడు. 'ఈ మూడు కాదు. నేనే తప్పుకున్నాను. సెలెక్టర్లు, కోచ్‌లకు నేనే సమాచారమిచ్చాను. నా బ్యాట్ నుంచి పరుగులు రావడం లేదు. ఈ మ్యాచ్‌కు నేను దూరంగా ఉంటానని చెప్పాను. ఇది చాలా ముఖ్యమైన మ్యాచ్. నేను ఫామ్‌లో లేను. మనకు ఫామ్‌లో ఉన్న ఆటగాడు అవసరం. బ్యాటింగ్ ఆర్డర్ గొప్ప ఫామ్‌లో లేదు. కాబట్టి నేను తప్పుకోవడమే ఉత్తమమని కోచ్, సెలెక్టర్లకు వివరించాను.'అని రోహిత్ శర్మ తెలిపాడు.

# ఏం గుండెరా అది.. ఫస్ట్ బాలే సిక్సా..?



ఆస్ట్రేలియాతో ఐదో టెస్ట్‌లో టీమిండియా వికెట్ కీపర్ రిషభ్ పంత్ విధ్వంసకర బ్యాటింగ్‌తో చెలరేగుతున్నాడు. తొలి ఇన్నింగ్స్‌లో తన శైలికి భిన్నంగా నెమ్మదిగా ఆడిన పంత్..

రెండో ఇన్నింగ్స్‌లో మాత్రం తొలి బంతి నుంచే దూకుడు కనబరుస్తున్నాడు. టీ20 తరహా బ్యాటింగ్‌తో ఆసీస్ బౌలర్లకు చుక్కలు చూపిస్తున్నాడు.

విరాట్ కోహ్లీ ఔటైన అనంతరం క్రీజులోకి వచ్చిన రిషభ్ పంత్.. తొలి బంతినే మిడాన్ దిశగా సిక్సర్ తరలించాడు. 14వ ఓవర్ తొలి బంతికి విరాట్ కోహ్లీని ఔట్ చేసిన స్కాట్ బోలాండ్.. రెండో బంతిని లెంగ్త్‌లో వేసాడు. పంత్ ఏ మాత్రం ఆలోచించకుండా మిడాన్ మీదుగా సిక్సర్ తరలించాడు. ఈ షాట్‌కు బోలాండ్‌తో పాటు ఆసీస్ ఆటగాళ్లు, కామెంటేటర్లు అవాక్కయ్యారు.

'అద్భుతం.. వాటే ప్లేయర్. ఏ గుండెరా అది'అంటూ కామెంటేటర్లు తమ వ్యాఖ్యానంతో పంత్‌ను ప్రశంసించారు. ప్రస్తుతం ఈ షాట్‌కు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. విరాట్ కోహ్లీ ఔటయ్యాడనే భయం లేకుండా పంత్ దూకుడుగా ఆడటం చూసి అవాక్కవుతున్నారు.

వెబ్‌స్టర్ వేసిన 18వ ఓవర్‌లో హ్యాట్రిక్ బౌండరీలు సాధించిన పంత్.. అతని మరుసటి ఓవర్‌లో ఓ భారీ సిక్సర్‌తో బౌండరీ బాదాడు. మిచెల్ స్టార్క్ వేసిన 22వ ఓవర్‌లో వరుసగా రెండు సిక్స్‌లు బాదిన పంత్ 29 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు.

తొలి ఇన్నింగ్స్‌లో 98 బంతులాడి 40 పరుగులే చేసిన పంత్.. తాజా ఇన్నింగ్స్‌లో మాత్రం మరో లెవెల్‌లో బ్యాటింగ్ చేస్తున్నాడు.

పంత్ బ్యాటింగ్ చూస్తుంటే.. తనదైన శైలిలో ఆడుతానని టీమిండియా మేనేజ్‌మెంట్ నుంచి పర్మీషన్ తెచ్చుకున్నట్లు అనిపిస్తోంది.

పంత్ సూపర్ బ్యాటింగ్‌తో భారత్ రెండో ఇన్నింగ్స్‌లో 22 ఓవర్లలో 4 వికెట్లకు 122 పరుగులు చేసింది. రిషభ్ పంత్‌తో పాటు రవీంద్ర జడేజా క్రీజులో ఉన్నాడు. 9/1 ఓవర్‌నైట్ స్కోర్‌తో రెండో రోజు ఆటను కొనసాగించిన ఆసీస్ తొలి ఇన్నింగ్స్‌లో 181 పరుగులకు ఆలౌటైంది. బ్యూ వెబ్‌స్టర్(105 బంతుల్లో 5 ఫోర్లతో 57) హాఫ్ సెంచరీతో రాణించగా.. స్టీవ్ స్మిత్(57 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌తో 33) కీలక ఇన్నింగ్స్ ఆడాడు. భారత బౌలర్లలో మహమ్మద్ సిరాజ్(3/51), ప్రసిధ్ కృష్ణ(3/42)లతో పాటు జస్ప్రీత్ బుమ్రా(2/33), నితీష్ కుమార్ రెడ్డి(2/32) రెండేసి వికెట్లు పడగొట్టారు. గాయంతో బుమ్రా మధ్యలోనే వెనుదిరిగినా.. సిరాజ్, ప్రసిధ్ అద్భుత ప్రదర్శన కనబర్చారు. భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 185 పరుగులు చేసిన విషయం తెలిసిందే.

# అక్కడ ఉన్నది కెప్టెన్ కోహ్లీ.. బుమ్రా అవసరం లేదు!

టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీపై నెటిజన్లు ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. 'కెప్టెన్ కోహ్లీ ఈజ్ బ్యాక్'అంటూ సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఐదు టెస్ట్‌ల సిరీస్‌లో భాగంగా ఆస్ట్రేలియాతో సిడ్నీ వేదికగా జరుగుతున్న ఐదో టెస్ట్‌లో విరాట్ కోహ్లీ తాత్కలిక సారథిగా టీమిండియాను నడిపిస్తున్నాడు. ఈ మ్యాచ్‌కు రెగ్యులర్ కెప్టెన్ రోహిత్ శర్మ తప్పుకోగా.. జస్ప్రీత్ బుమ్రా సారథిగా వ్యవహరిస్తున్నాడు. అయితే రెండో రోజు ఆట రెండో సెషన్‌లో ఒకే ఒక ఓవర్ బౌలింగ్ చేసిన బుమ్రా.. గాయంతో మధ్యలోనే మైదానం వీడాడు. గాయం తీవ్రత ఎక్కువగా ఉండటంతో స్కానింగ్ కోసం బుమ్రాను ఆసుపత్రికి తీసుకెళ్లారు. బుమ్రా మైదానం వీడటంతో సీనియర్ ప్లేయర్‌గా విరాట్ కోహ్లీ సారథ్య బాధ్యతలు చేపట్టాడు. బుమ్రా మైదానం వీడే సమయానికి ఆసీస్ రెండో ఇన్నింగ్స్‌లో 151/6తో ఉంది. క్రీజులో సెట్ అయిన వెబ్‌స్టర్‌తో పాటు ప్యాట్ కమిన్స్ ఉన్నాడు. బుమ్రా వైదొలగడంతో ఆసీస్ భారీ స్కోర్ చేస్తుందని అంతా అనుకున్నారు.

కానీ సారథ్య బాధ్యతలు అందుకున్న కోహ్లీ తనదైన శైలిలో బౌలింగ్ మార్పులు, ఫీల్డ్ సెటప్‌తో ఆసీస్‌ను 181 పరుగులకే కట్టడి చేశాడు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**